

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఫిన్ అలెన్ విధ్వంసం -ఫైనల్‌కు కివీస్



సంపుటి : 14 సంచిక : 65 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 05-03-2026 పేజీలు :12 వెల :03/-


## సింగూరు ప్రాజెక్టు డ్యాం భద్రతపై మంత్రుల సమీక్ష



సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం. డ్యాం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని సూచన. రాష్ట్ర సచివాలయంలో సింగూరు ప్రాజెక్టు డ్యాం భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్ మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. సింగూరు డ్యాం భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని మంత్రులు పేర్కొన్నారు. జాతీయ డ్యాం భద్రత సంస్థ రూపొందించిన నిబంధనల ప్రకారం డ్యాం సంరక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు.

## ఆగని మారణ హోమం



787కు చేరిన మృతులు. విద్యార్థినుల భౌతికకాయాలు సాముహిక ఖననం. లెబనాన్ ప్రాంతాలను దురాక్రమణ చేసిన ఇజ్రాయిల్. డ్రోన్లు, క్షిపణులతో ప్రతిదాడి చేస్తున్న ఇరాన్. టెహ్రాన్ : అమెరికా సామ్రాజ్యవాద కరాళనృత్యం 787 మంది ప్రాణాలను బలిగొంది. అమెరికా-ఇజ్రాయిల్ సేనలు, ఇరాన్ దళాల మధ్య వరుసగా నాలుగో రోజు కూడా భీకర పోరు కొనసాగుతుంది. మరోవైపు హిజ్బొల్లా కూడా రంగంలోకి దిగడంతో మధ్యప్రాచ్యంలో భయానక వాతావరణం కన్పిస్తోంది. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని హిజ్బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ మంగళవారం పెద్ద ఎత్తున దాడులకు తెగబడింది. అనేక నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. బీరుట్ దక్షిణ శివారు ప్రాంతంలో ఉన్న హిజ్బొల్లా టీవీ, రేడియో స్టేషన్ భవనాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో తీవ్ర నష్టం వాటిల్లింది. అల్-మనార్ టీవీ ప్రసారాలు సుమారు గంట పాటు నిలిచిపోయాయి.

## మక్క రైతుల సమస్యలపై హరీశ్ రావు విమర్శలు



కొనుగోలు కేంద్రాలు లేక రైతులకు నష్టం. మద్దతు ధర అందడం లేదని ఆరోపణ. వెంటనే కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్. సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్రంలో మక్క రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదని ఆయన విమర్శించారు. యూరియా సరఫరా విషయంలో ప్రభుత్వం యాప్‌ల ద్వారా అందిస్తామని ప్రకటించి విఫలమైందని అన్నారు. పంట కోత దశకు వచ్చినప్పటికీ రైతులకు పంట పెట్టుబడి సాయం అందించలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.

## చంద్రబాబుకు భక్తి లేదు, శ్రద్ధ లేదు : వైఎస్ జగన్



భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న ఏపీ సీఎం చంద్రబాబు కు దేవుడి పట్ల భక్తి లేదని, శ్రద్ధ అంతకన్నా లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. పవిత్రమైన తిరుమలను స్వార్ధ రాజకీయాలకు వేదికగా మార్చారని ట్విట్టర్‌లో విమర్శించారు. ఒక బాధిత మహిళ ఎన్నికలకు ముందే చంద్రబాబుకు లేఖ రాస్తూ, బీఆర్ నాయుడు మోసం చేశాడని, తన జీవితంతో ఆడుకున్నాడని ఫిర్యాదు చేస్తే ఆరోపణలున్న వ్యక్తికే టీటీడీ చైర్మన్‌గా నియమించారని పేర్కొన్నారు. ఆలయ ప్రతిష్ఠను, పవిత్రతను కాపాడే వ్యక్తులు, దేవుడి పట్ల భక్తి ఉన్నవారు ఎవరైనా ఇలా చేస్తారా? ఆలయ పవిత్రతను కాపాడాలన్న ఉద్దేశం ఉంటే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారా? అంటూ ప్రశ్నించారు.

## ఇరాన్ దాడుల వెనుక చైనా హస్తం ఉందా



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది.

## శ్రీలంక తీరంలో మునిగిన ఇరాన్ నౌక -101మంది గల్లంతు




కొలంబొ : శ్రీలంక దక్షిణ తీరంలో బుధవారం జరిగిన జలాంతర్గామి దాడిలో ఇరాన్ యుద్ధ నౌక 'ఐరిస్ దేనా' మునిగిపోయినట్లు జాతీయ మీడియా తెలిపింది. ఈ దాడిలో సుమారు 101మంది సైనికులు గల్లంతయ్యారు. సుమారు 78మంది గాయపడగా, వీరిలో 32మంది తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. ఐరిస్ దేనా ఇరాన్ కొత్త యుద్ధ నౌకల్లో ఒకటి. ఇటీవల విశాఖ తీరంలో నిర్వహించిన విన్యాసాల్లో పాల్గొని, తిరగు ప్రయాణంలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.

## డీఎంకేతో పొత్తు పదిలం -కాంగ్రెస్‌కు రాజ్యసభ సీటు



మిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం దాదాపు ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు.

## విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై సమగ్ర విచారణ




ఎపిఇఆర్‌సి విచారణలో పలువురు డిమాండ్. అదానీ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. అర్ధాంతరంగా హియరింగ్‌ను ముగించిన ఇన్‌ఛార్జి ఛైర్మన్ : విద్యుత్ ఒప్పందాల్లో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని బుధవారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) వర్చువల్‌గా నిర్వహించిన విచారణలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, విద్యుత్ నిపుణులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు కోరారు. అదానీ, సెకీ ఒప్పందంలో లోపాలు, ప్రభుత్వ వైఖరి పై అభ్యంతరాలను లేవనెత్తారు. ట్రాన్స్‌కో, డిస్కంల సామర్థ్యం, వాటి పని తీరుపై విమర్శలు చేశారు. ఎపిఇఆర్‌సికి పూర్తిస్థాయిలో చైర్మన్‌ను, సభ్యులను నియమించకుండా, ఏకసభ్య కమిషన్‌గా ప్రభుత్వం కొనసాగించడం సరికాదని ఆక్షేపించారు. మరోవైపు రిటైర్డ్ అధికారులను ప్రత్యేక పదవులలో కొనసాగిస్తూ మండలి నియామకాలపై చిన్నచూపు చూడటం పట్ల అభ్యంతరం వెలిబుచ్చారు.సోలార్ విద్యుత్ ఒప్పందాలను ఉల్లంఘించిన అదానీ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని, 7 వేల మెగావాట్ల అదానీ, సెకీ .. సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎపిఇఆర్‌సి ఇన్‌ఛార్జి చైర్మన్ పివిఆర్. రెడ్డి అధ్యక్షతన ఒపి నెంబర్ 79,80, 81, 82 ,83 పిటిషన్లపైన, 5 ,6 కంట్రోల్ పీరియడ్‌కు సంబంధించి విద్యుత్ పంపిణీ సంస్థ లు, ట్రాన్స్‌కో ప్రణాళికలలో మార్పులు, 2024-25లో సంస్థల తీరుపై విచారణ జరిగింది. విచారణలో పలువురు లేవనెత్తిన అంశాలకు అధికారులు సమాధానాలు చెప్పకుండా, చర్చ పూర్తి కాకుండా ఏకపక్షంగా చైర్మన్ విచారణను ముగించటాన్ని పలువురు నిపుణులు తప్పుపట్టారు.

## అమెరికా-ఇజ్రాయిల్ దాడులు చట్టానికి విరుద్ధం :కెనడా




ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు అంతర్జాతీయ చట్టానికి విరుద్ధమని కెనడా ప్రధాని మార్క్ కార్నీ బుధవారం పేర్కొన్నారు. ఈ యుద్ధాన్ని త్వరగా తగ్గించాలని పిలుపునిచ్చారు. సిడ్నీలో జరిగిన లోవీ ఇన్‌స్టిట్యూట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ ప్రభుత్వ రూపాన్ని మార్చుడానికి కెనడా చర్యలను స్వాగతిస్తున్నామని అన్నారు. ఇది పశ్చిమాసియాలో అస్థిరత, భీభత్సానికి ప్రధాన మూలాన్ని సూచిస్తుందని అన్నారు. తాను న్యాయవాదికి కాదు, అంతర్జాతీయ న్యాయ నిపుణుడిని కాదని అన్నారు. ఈ యుద్ధం అంతర్జాతీయ క్రమ వైఫల్యానికి మరో ఉదాహరణ అని ఆయన పునరుద్ఘాటించారు.

## వేట్లపాలెం ఘటనపై అసెంబ్లీలో సిఎం ప్రకటన



'యజమాని దురాశ కారణంగానే అగ్నిప్రమాదం జరిగింది. 26 మంది చనిపోయారు. కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణాసంచా కర్మాగారం పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. బుధవారం శాసనసభలో సంతాపం తెలిపారు. సభ్యులు లేచి నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తాటికొండ బుగ్గరాముడు



**పల్లె వెలుగు బండి ఆత్మకూర్.**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండిఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామం నందు ఇటీవల జరిగిన అగ్నిప్రమాద బాధితుడు షేక్ మాభు కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి, బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు బాధిత కుటుంబానికి కంచర్ల సురేష్ రెడ్డి చేతుల మీదగా స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, స్థానిక మంత్రి వర్యులు ఎన్ ఎం డి.ఫరూక్ ఆదేశాల మేరకు 20వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దాదాపుగా 10బర్రెలు అక్కడికి అక్కడే మృతి చెందడం జరిగింది మరో10 బర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి వాటికి మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బాదిత కుటుంబ సభ్యులు మరియు స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారుడు హిమ గణేష్.

## హైదరాబాదులో జరగనున్న ఏడవ జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొననున్న గణేష్

**దివ్యాంగులను క్రీడలలో ప్రోత్సహిస్తాం: డాక్టర్ రవి కృష్ణ.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా బనగానపల్లె లో వెటర్నరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దివ్యాంగ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హిమ గణేష్ విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొని విజేతగా నిలిచి, హైదరాబాదులో ఆరవ తేదీ నుండి జరగనున్న ఏడవ జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో రాష్ట్ర జట్టు తరపున పాల్గొనడానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య హిమ గణేష్ ను శాలువా జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గణేష్ జాతీయ స్థాయి పోటీలలో కూడా విజేతగా నిలిచి రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ను సంప్రదించాలని కోరారు. క్రీడలలో దివ్యాంగులను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంపీ వి రమణయ్య,కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి, సినీ, టీవీ నటులు ఎస్.ఆర్.ఎస్.ప్రసాద్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్ కుమార్ యాదవ్, కళారాదన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం 40 వేల నష్టం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 4 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో బుధవారం నాడు జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో పశువులకు సంబంధించిన గడ్డివామి పూర్తిగా కాలిపోయింది. లింగాపురం గ్రామానికి చెందిన రేపు శిలువయ్య తన పశువుల కొరకు నిలువ ఉంచుకున్న గడ్డివాము ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. తర్వాత గ్రామ ప్రజలు అగ్నిమాపక దళ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు ఇక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేసే ప్రయత్నం చేశారు. గడ్డివామి కాలిపోవడం వల్ల 40,000 వరకు నష్టం సంభవించిందని రేపు సిలువయ్య ఆందోళన వ్యక్తం చేశాడు.

# పేదల పెన్నిధి సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**పాణ్యం నియోజకవర్గంలో 34 మంది లబ్ధిదారులకు రూ. 16.63 లక్షల చెక్కుల పంపిణీ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యం నియోజకవర్గానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 16,63,919/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: సంక్షేమానికి పెద్దపీట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత: ఖరీదైన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో సీఎం సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని ఆమె తెలిపారు. ప్రజల చెంతకే సేవలు: నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రికి మరియు చొరవ తీసుకున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# క్రేన్ యజమాని, డ్రైవర్ అరెస్ట్: రిమాండ్‌కు తరలింపు

**జగదుర్తి రోడ్డు ప్రమాదం కేసులో పోలీసుల వేగవంతమైన చర్యలు**

**పల్లె వెలుగు -డోన్**



డోన్ మండలం జగదుర్తి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురి మరణానికి కారణమైన క్రేన్ డ్రైవర్‌తో పాటు, సరైన పత్రాలు లేకుండా వాహనాన్ని నడిపించిన యజమానిని కూడా అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.ఫిబ్రవరి 27న జగదుర్తి వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన క్రేన్(ఏపీ 31-ఏపీ -4338) కారును ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో శాంత, ఆమె పిల్లలు భార్గవి, సిద్ధార్థ్ మరణించగా, ప్రమోద్ తీవ్రంగా గాయపడ్డారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ పర్యవేక్షణలో డోన్ రూరల్ పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేశారు. ప్రమాదానికి ప్రధాన కారకుడైన బళ్లారికి చెందిన క్రేన్ డ్రైవర్ ఎం. నాగరాజు (35) ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాంగ్ రూట్‌లో నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ఘోరం జరిగిందని నిర్ధారించారు. అదేవిధంగా, వాహనానికి సంబంధించి సరైన పత్రాలు లేనందున డోన్ పట్టణానికి చెందిన క్రేన్ యజమాని వడ్డె తెలుగు నాగరాజు (45) ను కూడా ఈ కేసులో ముద్దాయిగా చేర్చి అరెస్ట్ చేశారు. నిందితులపై సెక్షన్ 105 దీఎన్ఎస్ తో పాటు మోటార్ వాహనాల చట్టంలోని వివిధ నిబంధనల కింద ( సెక్షన్ ఎం .వి . యాక్ట్ ) కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డోన్ డిఎస్పి శ్రీనివాసులు.

# ప్రజా సమస్యల పోరాటాలకు సీపీఐ విరాళాల ద్వారా వచ్చే రూపంలో సన్నద్ధమవుతాం






**అర్హులైన నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3సెంట్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి. సిపిఐ**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

జిల్లాలో ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని భవిష్యత్తులో చేపట్టబోయే ప్రజా పోరాటాల బలోపేతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలో బుధవారం నిధుల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు పట్టణంలో నాలుగు దళాలుగా విడిపోయి వర్తక, వ్యాపార సంస్థల నుండి, ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, సీపీఐ జిల్లా నాయకులు మురళీధర్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి. సుశీలమ్మ, పట్టణ అధ్యక్షురాలు పద్మావతి, మహిళా నాయకురాలు సరోజమ్మ, రమీజాబి, నర్సమ్మ తదితరులు పాల్గొని నిధుల సేకరణను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ...భారతదేశ చరిత్రపుటల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన "సైద్ధాంతిక పోరాట పటిమ గలిగిన" ఏకైక రాజకీయపార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ). 1925-2026 వరకు 101 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో దేశంలో అనేక ముళ్లదారులను దాటుకుని, ఎర్రపూల వనాలను ఆవిష్కరించిందని .బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి, బానిసత్వాలకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం సంగ్రామం నడిపింది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జమిందారీ, జాగీర్దారీ సంస్థానాలను: రజాకార్ల దురాగతాలను దునుమాడిందని స్వాతంత్ర్యానంతరం పార్లమెంటులో పధాన ప్రతిపక్ష పాత్ర పోషించింన సిపిఐ నాటి నుండి నేటి వరకు అధికారం ఉన్నా. లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలిచిందని . దేశ ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం దేశవ్యాపితంగా మహత్తర ఉద్యమాలు నడిపింది. కాన్పూర్, మీరట్, పెషావర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ళల్లో నిర్బంధించినప్పటికీ వెరువక ఎర్రబావుటా రెపరెపలాడించింది. వెట్టిచాకిరీ విముక్తికొరకు, కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తిచేయడానికి రాజీలేని పోరాటాలు సి.పి.ఐ నిర్వహించింది. ఈ శతాబ్దకాలంలో అనేక పోరాటాలు, ఎన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నెన్నో విజయాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సి.పి.ఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. ఈ వందేళ్ల ఉద్యమ కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ఆదరక, బెదరక ముందుకు సాగింది భారత కమ్యూనిస్టు పార్టీ, భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనను అంతమొందించడానికి మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిపింది. 3.500 మంది ఉమ్మడి ఆంధ్ర ప్రాంత వీరుల ప్రాణ త్యాగాలతో 4000 గ్రామాలను విముక్తిగావించి, 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనచరిత్ర భారత కమ్యూనిస్టుపార్టీది. కేరళలో పున్నప్రవాయిలార్, బెంగాల్లో తెభాగా లాంటి వీరోచిత పోరాటాలు నెరపిందని ఫలితంగానే పాలకులు అనేక సంస్కరణలను చేపట్టారని రైల్వేలు, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు. భూసంస్కరణల అమలు. గరీభీహఠావో. ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు కోసం. 18 సంవత్సరాలకు ఓటు హక్కు కోసం ప్రభుత్వాలపై ఒత్తిడితెచ్చి సాధించిన ఘనత తక్కుతుందనికార్మిక హక్కుల సాధన. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషిసల్పి. 'దున్నేవానిదే భూమి' అనే నినాదంతో సిపిఐ భూ పోరాటాలు చేపట్టి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిందని యు.పి.ఎ-1 ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కుచట్టం, ఉపాధి హామీ పథకం, అటవీహక్కుల చట్టం తీసుకురావడానికి సి.పి.ఐ విశేష కృషి చేసి. అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలో గిరిజన, బలహీన వర్గాలకు చెందిన 50 లక్షలకు పైగా కుటుంబాలు కోటి ఎకరాలభూమిపై హక్కు పొందేందుకు సి.పి.ఐ అండగా నిలిచిందని అన్నారు. నంద్యాల జిల్లాలో రైతాంగ సమస్యలు ప్రజా సమస్యలు. సాగునీటి త్రాగునీటి సమస్యలు. ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపడతామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపెట్టే విధంగా పోరాటాలు నిర్వహించేందుకు దాతలు సహకరించాలని పై నాయకులు విజ్ఞప్తి చేశారు.

పల్లె వెలుగు



# బాల్య వివాహాలను అరికట్టండి -టీనేజ్ ప్రెగ్నెన్సీలపై ఉక్కుపాదం మోపండి

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం**

**కృష్ణగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు, టీనేజ్ ప్రెగ్నెన్సీల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కృష్ణగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, వైద్యాధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు: 1. టీనేజ్ ప్రెగ్నెన్సీలపై ప్రత్యేక నిఘా: మండలంలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా నమోదవుతుండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం బాల్య వివాహాలేనని, వాటిని అడ్డుకునేందుకు కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓలు, ఐసీడీఎస్ అధికారులు సమన్వయంతో



పనిచేయాలని సూచించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేలా ప్రత్యేక షెడ్యూల్ రూపొందించాలన్నారు. 2. వైద్య సేవలు మెరుగుపడాలి: వైద్యులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కృష్ణగిరి పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌సీడీ సర్వేలో ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ చేసి, అవసరమైన వారికి తక్షణమే చికిత్స అందించాలని ఆదేశించారు. 3. సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు: మండలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే – డ్రై డే' కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. 4. క్షేత్రస్థాయిలో సమన్వయం: టీనేజ్ గర్భధారణకు పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన లోపం వంటి సామాజిక కారణాలు ఉన్నాయని, వీటిని అధిగమించడానికి రెవెన్యూ, ఐసీడీఎస్, వైద్య శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత నెలలో ఎన్ని బాల్య వివాహాలను అడ్డుకున్నారో ఆరా తీస్తూ, భవిష్యత్తు కార్యాచరణపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. భాస్కర్ రాజు, పత్తికొండ ఇన్చార్జి ఆర్డీఓ కొండయ్య, ఐసీడీఎస్ పీడీ విజయ పాల్గొన్నారు. ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి ఈ ఐ సి కేంద్రం ప్రారంభం





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డి ఈ ఐ సి) ను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రమణ తెలిపారు. జిల్లాలో చిన్నారుల్లో జన్మతహ లోపాలు,శారీరక వైకల్యాలు,ఎదుగుదల లోపాలు,మానసిక సమస్యలు,వినికిడిమాట లోపాలు వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారి పేర్కొన్నారు. ఈ డి ఈ ఐ సి కేంద్రంలో 0 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు,అవసరమైన చికిత్సలు,ఫిజియోథెరపీ,స్పీచ్ థెరపీ,కౌన్సెలింగ్ వంటి సేవలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రత్యేక నిపుణుల బృందం ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి,అవసరమైన చికిత్సా ప్రణాళిక రూపొందించనున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గుర్తించిన పిల్లలను ఈ డి ఈ ఐ సి కేంద్రానికి రెఫర్ చేసి మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ కేంద్రం ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా వైద్య శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఇది ఒక కీలక ముందడుగని,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల దాహాన్ని తీర్చే నాకు లేదు రక్షణ బోరు పంపు

**దొర్నిపాడు మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

చిన్నపిల్లలు, మూగ జంతువులు మనుషులు, ప్రమాదాలకు గురి అయ్యి ప్రాణాలు పోతాయనే గమనించి ముందు జాగ్రత్త చర్యగా మురికి కూపంలమారిన కుంట చుట్టు రక్షణ కవచముల ఇనుప జాలర్ కంచెనుఏర్పాటు చేశారు కానీ అదే మనుషులకు జంతువులకు, పశుపక్షాదులకు దాహం తీర్చేందుకు దొర్నిపాడు మండలంలోని గోవిందిన్నే గ్రామంలో గల సచివాలయం వెనుక భాగమున ఏర్పాటుచేసిన బోరు పంపు మురికి నీటి కుంట ప్రక్కనేదర్శనమిస్తుంది ,ప్రజల దాహాన్ని తీర్చే బోర్ పంపుకు లేదా రక్షణ గోడ?నీటి కుంటలో ప్రమాదాలు కొంతమేరకే జరుగుతాయి, అదే నీటి పంపులోనికి మురికి నీరు పోయి నీళ్లు కలుషితమై పురుగులు చేరి ప్రజలు రోగాల బారిన పడి



ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్న పట్టించుకోకుండా ఉన్న అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, చుట్టుపక్కల కాలనీ ప్రజలు నిత్యావసరాలకు పశువులకు పంపు నీటిని వాడుతుంటారు, రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛమైన బోరు పంపు జలాన్ని ప్రజలకు అందించాలంటే ఆకుంటను పూడ్చి వేయాలి, నీటి



కుంటలోనికి వర్షపు నీటితో పాటు ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు కాలువ నీళ్లు కూడా చేరుతుండడంతో నీరు కలుషితమై మురికిగ మారుతున్నాయి, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించాలని గోవిందిన్నే గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో యాడ్స్ మాఫియా




ఏజెన్సీల మాఫియా రెచ్చిపోతున్నది. నిబంధనలకు పాతర వేస్తూ అక్రమార్జనకు తెరలేపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా, అవేవీ పట్టించుకోకుండా అడ్డగోలుగా ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేసి జీహెచ్ఎంసీ ఖజానాకు గండికొడుతున్నారు. శివార్లలో రెచ్చిపోతున్న ఏజెన్సీలు అనుమతులు లేని ప్రకటన బోర్డులతో బల్దియా ఖజానాకు గండి..నియంత్రణలో అధికారులు విఫలం. గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో యాడ్ ఏజెన్సీల మాఫియా రెచ్చిపోతున్నది. నిబంధనలకు పాతర వేస్తూ అక్రమార్జనకు తెరలేపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా, అవేవీ పట్టించుకోకుండా అడ్డగోలుగా ప్రకటనల బోర్డులను ఏర్పాటు చేసి జీహెచ్ఎంసీ ఖజానాకు గండికొడుతున్నారు. ముఖ్యంగా వట్టి నాగులపల్లి, ముప్పా రోడ్డు, గోపన్‌పల్లి తండా ప్రాంతాల్లో గడిచిన కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేని ప్రకటనల హోర్డింగ్‌లు పెద్ద సంఖ్యలో వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో, ఎటువంటి పర్మిషన్లు లేకుండానే వందలాది లాలిపాప్‌లు, భారీ కాంటిలివర్లు (హోర్డింగ్‌లు) వెలుస్తున్నాయి. వట్టి నాగులపల్లి నుంచి ముప్పా రోడ్డు వరకు, గోపన్‌పల్లి ఫ్లైఓవర్ సమీపంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 10 నుంచి 15 వరకు ఫౌండేషన్లు, నాలుగు చోట్ల ప్యానెల్ నిర్మాణాలు, సుమారు 400 నుంచి 500 వరకు కొత్త లాలిపాప్‌లు, 20 నుంచి 30 వరకు కాంటిలివర్లు అనధికారికంగా ఉండటం గమనార్హం. ఆర్అండ్‌బీ శాఖతో ఎంఓయూ ఉందంటూ పేర్కొంటూ జీహెచ్ఎంసీ పర్మిషన్ లేకుండానే రూ.వందల కోట్ల వ్యాపారం చేస్తుండడం, కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం విఫలం చెందడం పట్ల తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# ఘర్షణకు దారి తీస్తున్న రీ సర్వేలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 4:**



సర్వే అధికారులు గ్రామాలలో నిర్వహిస్తున్న రీ సర్వేలు ఘర్షణలకు దారితీస్తున్నాయి. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో జరిగిన సంఘటనే ఇం దుకు తార్కానంగా నిలుస్తుంది. గ్రామస్తుల ద్వారా అందిన సమాచారం మేరకు లింగాపురం గ్రామంలోని సర్వే నెంబరు 771 నుండి 781 సర్వేనెంబర్ వరకు భూములకు సంబంధించి సర్వే చేస్తున్నట్లు అధికారులు రైతులకు కబురు పంపడం జరిగింది. సర్వే నంబరు 778లో రామిరెడ్డి అనే రైతు పొలాన్ని సర్వే చేస్తుండగా నాకు కూడా అందులో 22 సెంట్లు పొలం ఉందని గ్రామ సర్వే జాషువాతో రామిరెడ్డి తమ్ముడు గోపాల్ రెడ్డి వాదనకు దిగినట్లుగా తెలుస్తూ ఉంది. ఈ విషయంపై వివాదం చెలరేగి ఇరువురు సోదరులు పొలంలోనే ఘర్షణకు దిగినట్లుగా తెలుస్తోంది. ఇరువురు అన్నదమ్ములు పొలంలోనే కొట్టుకోవడంతో గోపాల్ రెడ్డి అనే రైతుకు తలకు గాయమైందని తెలుస్తోంది. ఈ సంఘటనను వెంటనే సర్వేర్ తాసిల్దార్ పద్మావతమ్మకు సమాచారం అందజేశారు. అయితే ఈ సర్వే నెంబరు వివాదాస్పదమైనదిగా గుర్తించినట్లుగా తెలుస్తోంది.

# ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**మదనపల్లె అర్బన్**

ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయమ్మ, ఎస్.మెహరున్నిషా అన్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 5న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమానికి ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడంతో ఆశా కార్యకర్తలు బుధవారం విజయవాడకు బయలుదేరారు. జిల్లాలోని మదనపల్లె, నిమ్మనపల్లి, రామసముద్రం, వాల్మీకిపురం, గుర్రంకొండ, కురబలకోట, తంబళ్లపల్లి, పెద్దమండెం మండలాల ఆశా కార్యకర్తలు సిటిఎం రైల్వే స్టేషన్‌కు, ములకలచెరువు, పిటిఎం, బి.కొత్తకోట మండలాల ఆశాలు ములకలచెరువు రైల్వే స్టేషన్‌కు వెళ్తుండగా ఆయా మండలాల్లో పోలీసులు ఆశాలను నిర్బంధించారు. ములకలచెరువు ఆశా కార్యకర్తల సంఘం నాయకులు లక్ష్మిదేవి, అమరావతిలను ఉదయం 10 గంటలకు అదుపులోకి తీసుకున్న పోలీసులు రాత్రి 9 గంటలకు విడిచిపెట్టారు. పోలీసుల నిర్బంధాన్ని లెక్కచేయకుండా ఆశా కార్యకర్తలు విజయవాడకు వెళ్లే నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి చలో విజయవాడకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయమ్మ, ఎస్.మెహరున్నిషా మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశా వర్కర్లతో ప్రభుత్వం అన్ని పనులూ చేయించుకుంటోందని పేర్కొన్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని పెంచుతున్నారని, తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఆశా వర్కర్లకు సంబంధం లేని పనుల సైతం బలవంతంగా బెదిరించి చేయిస్తున్నారని తెలిపారు. పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, వెల్నెస్ సెంటర్స్‌ను క్లీనింగ్ చేయించడం, బాత్రూములు కడిగించడం, బూజులు దులిపించడం వంటి అవమానకరమైన పనులు కూడా చేయిస్తున్నారని, కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ ఆర్గనైజర్‌గా గుర్తింపునిస్తే దేశంలో ఆశా వర్కర్ల సేవలను గుర్తించలేని, గౌరవించలేని గుడ్డి ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతోన్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తే ఇంటికి సాగనంపుతామని హేచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంజుల, సుజాత, రమాదేవి, శ్రావణి, రాధమ్మ, జ్యోతి పాల్గొన్నారు. పోలీసుల నిర్బంధాన్ని లెక్కచేయకుండా ఆశా కార్యకర్తలు విజయవాడకు వెళ్లే నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి చలో విజయవాడకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జయమ్మ, ఎస్.మెహరున్నిషా మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశా వర్కర్లతో ప్రభుత్వం అన్ని పనులూ చేయించుకుంటోందని పేర్కొన్నారు. పెరుగుతోన్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తే ఇంటికి సాగనంపుతామని హేచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మంజుల, సుజాత, రమాదేవి, శ్రావణి, రాధమ్మ, జ్యోతి పాల్గొన్నారు. పోలీసుల నిర్బంధాన్ని లెక్కచేయకుండా ఆశా కార్యకర్తలు విజయవాడకు వెళ్లే నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి చలో విజయవాడకు వెళ్లారు. సర్వేల పేరుతో పని భారాన్ని పెంచుతున్నారని, తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఆశా వర్కర్లకు సంబంధం లేని పనుల సైతం బలవంతంగా బెదిరించి చేయిస్తున్నారని తెలిపారు. పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, వెల్నెస్ సెంటర్స్‌ను క్లీనింగ్ చేయించడం, బాత్రూములు కడిగించడం, బూజులు దులిపించడం వంటి అవమానకరమైన పనులు కూడా చేయిస్తున్నారని, కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ ఆర్గనైజర్‌గా గుర్తింపునిస్తే దేశంలో ఆశా వర్కర్ల సేవలను గుర్తించలేని, గౌరవించలేని గుడ్డి ప్రభుత్వంగా మోడీ ప్రభుత్వం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఊరి బడిని కాపాడుకుందాం : యుటిఎఫ్

**పల్లె వెలుగు**

కాశినాయన పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడిని కాపాడుకోవాల్సిందేనని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం–ఊరి బడిని కాపాడుకుందాం' అనే నినాదంతో యుటిఎఫ్ పోరుమామిళ్ల మండల అధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు గద్దెనెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యను ప్రమాదం లోకి నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశ్ఢారు. సేవా రంగమైన ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యతల నుంచి పాలకులు క్రమేపి తప్పుకుంటున్నారని ఆరోపించారు. గతంలో వైసిపి ప్రభుత్వం జిఒ117ను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిందన్నారు. అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం జిఒ నంబరు మార్చి విధానాల్లో మాత్రం ఏ మార్పు తీసుకురాలేదని తెలిపారు. ప్రభుత్వ బడులు మూతపడితే పేద, బడుగు, బలహీనవర్గాలు విద్యకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల మండల విద్యాశాఖాధికారి ఎ.వెంకటయ్య, రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఒ డి.మార్కా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుర్రా చెన్నయ్య, కె.ప్రసాద్, ఎ.డి.దేవదత్తం, సీనియర్ నాయకులు కె.జోజయ్య, పోరుమామిళ్ల మండల ప్రధాన కార్యదర్శి ఎస్.మహబూబ్ బాషా, కలసపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బాల ఓబయ్య, సి.ప్రభాకర్, కాశినాయన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.భాస్కర్ రెడ్డి, ఎస్.గురప్ప, బి.కోడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.పిచ్చిరెడ్డి, ఎన్.కొండయ్య, నాయకులు ఐ.విజయ భాస్కర్, ఎస్.ఖాజా నాయబ్ రసూల్, కె.చెన్న కృష్ణయ్య, డి.సెబాస్టియన్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్.దాదా పీర్, కె.గంగయ్య, బి.రవి ప్రసాద్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులపై అటవీశాఖ దౌర్జన్యం ఆపాలి

**కురుపాం :పల్లె వెలుగు**



గిరిజనులు కష్టపడి సాగు చేసిన అటవీ ఉత్పత్తుల రవాణాలో అటవీశాఖ అధికారులు అన్యాయం గా అడ్డంకులు సృష్టిస్తూ లంచాలు వసూలు చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు విమర్శిం చారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అధికారులు అధికార దుర్వినియోగం తో గిరిజనుల జీవనాధారంపై దెబ్బ కొడుతున్నారని మండిపడ్డారు. మండలంలోని వబ్బంగి పంచాయతీలో గల తోలుంగూడకు చెందిన మండంగి రవి, మండంగి సంతోష తమ కొండలో సాగు చేసిన కొండచీపుర్లను విక్రయించేందుకు సీతంపేట, కొత్తూరు తరలిస్తుండగా చినబగ్గ కాలనీ జంక్షన్ వద్ద బుధవారం ఉదయం అటవీశాఖ అధికారులు వాహనాన్ని అడ్డగించి రూ.10వేలు వసూలు చేసిన ఘటనే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. గిరిజనులు పండించిన పంటను అమ్ముకునే హక్కును కూడా అధికారులే దోచుకుంటున్న పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ ఘటనను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని, సంబంధిత అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకుని వసూలు చేసిన డబ్బును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ పేరుతో గిరిజనులను బెదిరించడం, అక్రమ వసూళ్లకు పాల్పడడం సహించబోమన్నారు. ఐటిడిఎ పరిధిలో గిరిజనులు సాగు చేస్తున్న అటవీ ఉత్పత్తులన్నింటినీ గిరిజన సహకార సంస్థ ద్వారా (జిసిసి) ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి గిరిజనులకు సరైన ధర కల్పించాలని కోరారు. అధికారుల అవినీతి, మధ్యవర్తుల దోపిడీ వల్ల గిరిజన రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారుల అక్రమ చర్యలు కొనసాగితే గిరిజన రైతులను పెద్దఎత్తున కదిలించి కార్యాలయాల ముట్టడులు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.అక్రమ వసూళ్లకు పాల్పడడం సహించబోమన్నారు. ఐటిడిఎ పరిధిలో గిరిజనులు సాగు చేస్తున్న అటవీ ఉత్పత్తులన్నింటినీ గిరిజన సహకార సంస్థ ద్వారా (జిసిసి) ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి గిరిజనులకు సరైన ధర కల్పించాలని కోరారు. అధికారుల అవినీతి, మధ్యవర్తుల దోపిడీ వల్ల గిరిజన రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారుల అక్రమ చర్యలు కొనసాగితే గిరిజన రైతులను పెద్దఎత్తున కదిలించి కార్యాలయాల ముట్టడులు, కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరంగి సీతారాం తదితరులు పాల్గొన్నారు.గిరిజనులు పండించిన పంటను అమ్ముకునే హక్కును కూడా అధికారులే దోచుకుంటున్న పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ ఘటనను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని, సంబంధిత అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకుని వసూలు చేసిన డబ్బును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ పేరుతో గిరిజనులను బెదిరించడం, అక్రమ వసూళ్లకు పాల్పడడం సహించబోమన్నారు. ఐటిడిఎ పరిధిలో గిరిజనులు సాగు చేస్తున్న అటవీ ఉత్పత్తులన్నింటినీ గిరిజన సహకార సంస్థ ద్వారా (జిసిసి) ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి గిరిజనులకు సరైన ధర కల్పించాలని కోరారు.

# 2029లో మనదే అధికారం.. అందరికీ న్యాయం చేస్తా"

**తాడేపల్లిలో జగన్‌ను కలిసిన ప్యాపిలి మండల వైసీపీ ఉపాధ్యక్షుడు కొండయ్య: డోన్ నియోజకవర్గ కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ"**

**పల్లె వెలుగు -ప్యాపిలి**





తాడేపల్లి రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజమని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడే వారికే ప్రజలు పట్టం కడతారని వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని ఆయన నివాసంలో డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండలానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు వైసీపీ మండల ఉపాధ్యక్షుడు కొండయ్య జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొండయ్యతో పాటు నాగరాజు కూడా కలిశారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని, కార్యకర్తలపై జరుగుతున్న పరిణామాలను కొండయ్య వివరించారు. దీనిపై జగన్ సానుకూలంగా స్పందిస్తూ నేతలకు మరియు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలెవరూ ఆందోళన చెందవద్దని, అందరికీ తాను అండగా ఉంటానని జగన్ మనోధైర్యాన్ని నింపారు. 2029లో మళ్ళీ మన పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. ఆ విజయం మన కార్యకర్తల కష్టానికి దక్కే ప్రతిఫలం అవుతుంది" అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టకాలంలో నిలబడ్డ ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటామని, భవిష్యత్తులో అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. జగన్ మాటలతో డోన్ నియోజకవర్గ నేతల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్యాపిలి మండల నాయకులు మాట్లాడుతూ.. అధినేత ఇచ్చిన భరోసా తమకు కొండంత అండని, పార్టీ బలోపేతం కోసం డోన్ నియోజకవర్గంలో మరింత గట్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# సామ్రాజ్యవాదం నశించాలి- ప్రజాస్వామ్యవాదం వర్ధిల్లాలి:- సిపిఎం

**అంగన్వాడీలను, ఆశా లను అరెస్టులతో ఆపాలని అనుకోవడం తగదు .**

**ఉద్యమాలను అరెస్టులో ఆపితే పతనమే.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**




ఇరాన్ దేశం పైన అమెరికా ఇజ్రాయిల్ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అక్కడ దాడుల వలన పిల్లలు సాధారణ ప్రజలు వేలాదిమంది చనిపోవడం జరుగుతుందని, యుద్ధాన్ని వెంటనే నిలిపివేసి శాంతి చర్చలతో ముగించి దేశాల రక్షణకు భంగం వాటిల్లకుండా ప్రపంచ శాంతి వర్ధిల్లాలి చూడాలని, సామ్రాజ్యవాదం నశించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు ఏ నాగరాజు, నాగేశ్వరరావు, నరసింహ నాయక్ , సుధాకర్,రణధీర్,దర్శనం.లక్ష్మణ్,పుల్లా.నరసింహ, ఎం.సుధాకర్, రత్నమయ్య,పి.సుధాకర్, స్వామన్న,నక్కి శ్రీకాంత్, రమేష్ నాయక్,పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇరాన్ దేశం లోని సాధారణ ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్నారని,అమెరికా,ఇజ్రాయేలు దేశాల సామ్రాజ్య వాదం ధోరణి మార్చుకుని ప్రపంచ శాంతి నెలకొల్పాలని, దేశాలలో యుద్ధం జరగడం వలన సామాన్య ప్రజలు దేశం వదిలి వెళ్ళిపోతో పోవడం జరుగుతుందని, అక్కడ ఉన్న వివిధ దేశాల ప్రజలు స్థితిగతులు ఏమైపోతున్నాయో భయం జరుగుతుందో అనే భయాందోళనకు గురవుతున్నారని అన్నారు . ఇప్పటికే చిన్న చిన్న పిల్లలను దాదాపుగా 200 మందికి పైగా చనిపోవడం చాలా బాధాకరమని, ఇటువంటి తరుణంలో మరింత యుద్ధం చేస్తాము అని హెచ్చరించడం చాలా దుర్మార్గమని అన్నారు. దేశాల మధ్య సఖ్యత పెంచుకుంటే ప్రపంచం అభివృద్ధి అవుతుందని అలాకాకుండా ఒక దేశాన్ని నాశనం చేసి మా దేశం బాగుండాలని చూసే అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదం ప్రపంచానికి తీవ్ర నష్టం కలిగించే అంశమని ఇప్పటికే పాలస్తీనా పైన వెనుజులా పైన రాబోయే కాలంలో మరిన్ని దేశాల పైన చేస్తామన్న అమెరికా అహంకార ధోరణి మార్చుకోవాలని అన్నారు. రాబోయే కాలంలో ప్రపంచమంతా బాగుండాలంటే ప్రజల అభివృద్ధి చెందాలంటే దేశాల మధ్య ఐక్యత పెరగాలని అన్నారు అదేవిధంగా ఇరాన్ దేశ అధ్యక్షుని ఖమేని నీ చంపడం చాలా దారుణమని, ఆ దేశానికి ఎవరు అధ్యక్షునిగా ఎన్నికైన వాళ్లే ప్రధాన టార్గెట్ కచ్చితంగా చంపి తీరుతామని ఇజ్రాయిల్ ప్రకటించడం ఇజ్రాయిల్ అహంకారానికి నిదర్శనమని అన్నారు. దేశాల మధ్యన శాంతి చర్చలు జరగాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో అంగన్వాడీల పైన గతంలో చంద్రబాబు ప్రవర్తించిన మాదిరిగానే నిన్న అరెస్టుల దగ్గరికి వెళ్లి బలవంతంగా ఎక్కడికి తీసుకెళ్తున్నారో తెలియని పరిస్థితులలో అంగన్వాడీలను భయాందోళనలకు గురి చేయడము సరైనది కాదని, గతంలో చంద్రబాబు నాయుడు అధికారం పదేళ్లపాటు దూరం కావడానికి కారణం అంగన్వాడీలేనని ఎందుకంటే చలో హైదరాబాదు చేపట్టే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలంతా హైదరాబాదుకు వెళ్తే అక్కడ నీటి ఫిరంగులను,రబ్బర్ బుల్లెట్లను ఉపయోగించడం,గుర్రాలతో తొక్కించి ఇబ్బందులకు గురి చేయడం వలన సామాన్య ప్రజలు మహిళల పైన ఈ విధమైనటువంటి దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు . ఇటువంటి అహంకారి రాష్ట్రానికి పనికిరాదని 10 ఏళ్లపాటు అధికారాన్ని దూరం చేయడం జరిగిందని, మళ్లీ పాత రోజులు గుర్తుకు తెచ్చేలా పాలన సాగుతుందని ప్రజలంతా కలిసి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని , అదే విధంగా మార్చి ఏదైనా చలో విజయవాడ చేపట్టే ఆశా కార్యకర్తలను విజయవాడకు వెళ్లకుండా ఎక్కడికక్కడ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసేటువంటి పనిని ఆపాలని, శాంతియుతంగా తమకు రావాల్సిన కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పనిభారాన్ని తగ్గించాలని కోరుతున్న వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం దిశగా చేయాలని కోరారు . అలా కాకుండా ఎక్కడికక్కడ బెదిరించి అరెస్టులు చేయాలని చూస్తే అరెస్టులకు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, సీఐటీయూలో ఉన్న నాయకులు ఏ మాత్రం బెదిరిపోరని అరెస్టులు కొత్త కాదని ప్రభుత్వాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలో ఏ విధంగా పోరాటం చేయాలో ఎర్రజండా పట్టుకున్న ప్రతి కార్యకర్తకు తెలుసునని అన్నారు.

# మహిళా సంఘాలలో వసూళ్ల దందా






**గూడూరు పల్లెవెలుగు మర్చి 4**

గ్రామీణ మహిళలలో పొదుపు అలవాట్లను పెంపొందించడంతోపాటు ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేందుకు ఏర్పాటైన గ్రామైక సంఘాలు గాడి తప్పుతున్నాయి పొదుపు సంఘాల మనుగడకు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వెలుగు సిబ్బంది గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఏర్పాటు చేసింది. గ్రామస్థాయిలో బుక్ కిపర్లు పనితీరును పర్యవేక్షించేందుకు వెలుగు సీసీలు ఏపిఎం వంటి అధికారులను నియమించడం జరిగింది. ప్రతి పొదుపు సంఘం నిర్వహణ సమావేశాలు బ్యాంకులలో రుణాలు ఇప్పించడం వంటి పనులను గ్రామాల్లోని బుక్ కీపర్లు చూసుకోవాల్సి ఉంది అయితే పొదుపు సంఘాల అవసరాలను ఆసరాగా తీసుకొని బ్యాంకు రుణాలు ఇప్పించే సమయంలో ఒక్కొక్క పొదుపు సంఘం నుంచి రూ. 3000 నుంచి 5000 వరకు అక్రమ వసూళ్లకు బుక్ కీపర్లు యదేచ్చగా పాల్పడుతున్నారు. పొదుపు సంఘాల నుంచి బుక్కీ పర్లపై కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ వెలుగు సీసీలు ఏపిఎం ఎలాంటి విచారణ, చర్యలు తీసుకోకుండా వెలుగు పోతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బుక్ కీపర్లకు వెలుగు అధికారులు అండగా నిలుస్తున్నముతో పొదుపు సంఘాల మహిళలు ఆవేదన లోన్ కు అవసరమైన డాక్యుమెంటేషన్, పూర్తి చేసి బ్యాంకు అధికారులకు పంపి. లోన్ మంజూరుకు రెఫర్ చేస్తున్నారు. ప్రభుత్వం అందించే బ్యాంకు లోన్ల కు డబ్బులు ఎందుకు ఇవ్వాలని బుక్ కీపర్లను ఆడిగితే డాక్యుమెంటేషన్ పూర్తి చేసేందుకు ముందుకు రాకుండా పొదుపు సంఘాలను ఇబ్బందులు పెడుతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. బుక్ కీపర్ల అవినీతి దందాపై జిల్లా అధికారులు విచారించి అవినీతికి పాల్పడుతున్న వారిని తొలగించాలని పొదుపు సంఘాల మహిళలు కోరుతున్నారు.

# ఈనెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. ఆరోగ్యం, అరైవ్.. అలైవ్, సంక్షేమం,పిల్లల భద్రత, డ్రగ్స్ అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం విద్య, యువత క్రీడలు, మహిళలు, పర్యావరణం అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికల కార్యాచరణ అమలు పై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, సంక్షేమ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్ధవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విపులంగా దిశానిర్దేశం చేశారు.యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు యూత్ వీక్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి టెలికమ్యూనికేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ల స్వీకరణ ఉంటుందని, ఇక నుంచి అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు సంక్షేమ గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని, టాస్క్ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని



సూచించారు. ప్రణాళిక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.మున్సిపాలిటీలు, పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ, పిల్లల రక్షణ, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో చదివి వినిపించాలని, ఇందుకొరకు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 లకే గ్యాస్, తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. భూ సేకరణ, అటవీ అనుమతులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులపై నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సిబ్బందికి ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించాలని సూచించారు. జరిగిన కార్యక్రమాల పై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. యూరియా యాప్ వినియోగం తదితర అంశాలపై రైతులతో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.మున్సిపాలిటీలు, పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ, పిల్లల రక్షణ, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో చదివి వినిపించాలని, ఇందుకొరకు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 లకే గ్యాస్, తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. భూ సేకరణ, అటవీ అనుమతులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులపై నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సిబ్బందికి ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించాలని సూచించారు. జరిగిన కార్యక్రమాల పై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. యూరియా యాప్ వినియోగం తదితర అంశాలపై రైతులతో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి. నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల రెండవ వారం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మోడల్ హౌసింగ్ కాలనీ ప్రారంభం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల రెండవ వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కె నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఆదర్శ గృహ కాలనీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించినట్లు చెప్పారు. అవసరమైతే అదనపు సమయం పనిచేసి అయినా వచ్చే ఒక వారంలో అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.హుజూర్‌నగర్ సమీపంలోని రామస్వామి గుట్టలో 110 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ నిర్మించబడిందని,ఇందులో 2,160 కుటుంబాలకు సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే 2014 లో రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందని ఆయన పేర్కొన్నారు.2023లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ శాఖా మంత్రిగా ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్‌కు ఎట్టకేలకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే తుదిదశకు చేరుకుందన్నారు. 110 ఎకరాల విస్తీర్ణంలో రూ.125 కోట్ల వ్యయంతో భూసేకరణ ఖర్చులు మినహా, ఎకరానికి రూ.1 కోట్లకు పైగా చెల్లించ బడింది ఈ గృహ కాలనీ నిర్మించబడింది. మొత్తం 2,160 ఆధునిక సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మించి అంతే సంఖ్యలో కుటుంబాలకు వసతి కల్పించనున్నారు.ఈ భూమిని ఎండోమెంట్స్ శాఖ నుంచి పూర్తి మార్కెట్ విలువ చెల్లించి, చట్టబద్ధమైన అన్ని అనుమతులతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు.మార్కెట్ విలువ చెల్లించి ఎండోమెంట్స్ శాఖ నుంచి భూమిని కొనుగోలు చేసి, అన్ని చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీ నిర్మాణం చేపట్టింది,అని మంత్రి వివరించారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని సుసంపన్నమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర



ప్రణాళికతో ముందుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అత్యంత పేద కుటుంబాలు, గ్రామీణ కూలీలు, రైస్ మిల్ కార్మికులు, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మరియు సమీప గ్రామాల నివాసితుల కోసం ఉద్దేశించబడింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని మంత్రి దృష్టి పెట్టారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో అధికారుల బృందానికి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయన తెలిపారు.110 లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని మంత్రి స్పష్టం చేశారు.మొదటి దశలో కేవలం 1,000 మంది లబ్ధిదారులను మాత్రమే ఖరారు చేస్తున్నామని అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రారంభోత్సవానికి సన్నాహాలు కొనసాగుతున్నాయని కాలనీ మరియు పరిసర ప్రాంతాలను సుందరీకారుస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీ నిర్మాణం చేపట్టింది,అని మంత్రి వివరించారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని సుసంపన్నమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అత్యంత పేద కుటుంబాలు, గ్రామీణ కూలీలు, రైస్ మిల్ కార్మికులు, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మరియు సమీప గ్రామాల నివాసితుల కోసం ఉద్దేశించబడింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని మంత్రి దృష్టి పెట్టారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో అధికారుల బృందానికి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయన తెలిపారు.110 లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని మంత్రి స్పష్టం చేశారు.మొదటి దశలో కేవలం 1,000 మంది లబ్ధిదారులను మాత్రమే ఖరారు చేస్తున్నామని అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మించి అంతే సంఖ్యలో కుటుంబాలకు వసతి కల్పించనున్నారు.ఈ భూమిని ఎండోమెంట్స్ శాఖ నుంచి పూర్తి మార్కెట్ విలువ చెల్లించి, చట్టబద్ధమైన అన్ని అనుమతులతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు.మార్కెట్ విలువ చెల్లించి ఎండోమెంట్స్ శాఖ నుంచి భూమిని కొనుగోలు చేసి, అన్ని చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీ నిర్మాణం చేపట్టింది,అని మంత్రి వివరించారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని సుసంపన్నమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అత్యంత పేద కుటుంబాలు, గ్రామీణ కూలీలు, రైస్ మిల్ కార్మికులు, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మరియు సమీప గ్రామాల నివాసితుల కోసం ఉద్దేశించబడింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని మంత్రి దృష్టి పెట్టారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో అధికారుల బృందానికి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయన తెలిపారు.110 లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని మంత్రి స్పష్టం చేశారు.మొదటి దశలో కేవలం 1,000 మంది లబ్ధిదారులను మాత్రమే ఖరారు చేస్తున్నామని అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి,సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రారంభోత్సవానికి సన్నాహాలు కొనసాగుతున్నాయని కాలనీ మరియు పరిసర ప్రాంతాలను సుందరీకారుస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీ నిర్మాణం చేపట్టింది,అని మంత్రి వివరించారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని సుసంపన్నమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అత్యంత కార్మికులు, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మరియు సమీప గ్రామాల నివాసితుల కోసం ఉద్దేశించబడింది.

# అంగన్వాడీల అరెస్టు దుర్మార్గం



కడప అర్బన్ వేతనాలు పెంచాలని కోరుతూ శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేస్తున్న అంగన్వాడీలపై ధమనకాండను ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసనాగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అక్రమ అరెస్టులు చేస్తారా? అంటూ అంగన్వాడీలు మండిపడ్డారు. వేతనాలు పెంచకుండా ప్రభుత్వం అంగన్వాడీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని విజయవాడ మహాధర్నా చేపట్టేందుకు శాంతియుతంగా వెళుతున్న అంగన్వాడీ యూనియన్ నాయకత్వాన్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సిఐటియు, ఎఐటియుసి నాయకులు విమర్శించారు. మంగళవారం అరెస్టును నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బి.మనోహర్, బాదుల్లా మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచాలని విజయవాడలో శాంతియుతంగా చేస్తున్న ధర్నాను దుర్మార్గంగా భగం చేసి నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్వాడీలు రూ.11 వేలు పొందుతున్నారంటే గతంలో చేసిన పోరాటాల ఫలితమేనన్నారు. జీతాలు పెంచే వరకు ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి అంజనాదేవి, నాయకులు లక్ష్మీదేవి, గంగాదేవి, మున్సిపల్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి, సిఐటియు నాయకులు ఉదరు, శ్రీను, అంగన్వాడీలు దీప, నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, పద్మ, సుబ్బలక్ష్మి, జ్యోతి, అరుణ, మెర్సీ, మరియమ్మ, లలిత, సునీత, లక్ష్మి, సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున అంగన్వాడీలు, నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ యూనియన్ నాయకుల నిరసన :అంగన్వాడీల ఖండిస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాష్ట్ర నాయకత్వానికి మద్దతుగా పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ జిల్లా ఉపాధ్యక్షులు కంచిపాటి తిరుపాల్, నగర అధ్యక్షులు సుంకరి రవి, నగర సహాయ కార్యదర్శి ఇత్తడి ప్రకాష్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 2వ తేదీన విజయవాడలో ధర్నా చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పాలపర్తి నాగరాజ్, పెందుర్తి పెంచలయ్య, గుంటగాని హరికృష్ణ, కొడవటికంటి పోలయ్య, బక్క నాగరాజ్, కార్మికుల పాల్గొన్నారు. పోరుమామిళ్ల: అంగన్వాడీల అరెస్టును నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నగిరి భైరప్రసాద్, నాయకులు సోమయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, రేణుకా దేవి, సుహాసిని, ఫాతిమా, రమాదేవి, సిఐటియు నాయకులు ఆలీబాషా పాల్గొన్నారు. జమ్మలమడుగు : అంగన్వాడీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అత్యంత హేయమైన చర్యని జమ్మలమడుగు సిఐటియు గౌరవాధ్యక్షులు జి.ఏసుదాస్ అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఎ.వినరు కుమార్, నాయకులు అబ్రహం, మోష, అరుణ్, భీమ పాల్గొన్నారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య పాల్గొన్నారు. వేంపల్లె : అంగన్వాడీలను అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని అంగన్వాడీ నాయకులు అన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నిరసన చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, ఎఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బ్రహ్మం పాల్గొన్నారు. రాజంపేట : అంగన్వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని దుర్మార్గమని సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలు రవికుమార్, ఎఐటియుసి సహాయ కార్యదర్శి ఇ.సికిందర్, అంగన్వాడీ ప్రాజెక్ట్ ఉపాధ్యక్షులు టి.ఈశ్వరమ్మ, సిఐటియు పట్టణ కార్యదర్శి పి.వి.రమణ, ఎం.వి.ప్రసాద్, అంగన్వాడీలు శివరంజని, అమరావతి, మమత, అనురాధ, తులసి, రాజేశ్వరి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని రోడ్డు ప్రమాదంలో మాధవరెడ్డి (54) అనే రైతు మృతి చెందారు. బుధవారం రాత్రి గోపవరం గ్రామానికి చెందిన మాధవరెడ్డి గాజులపల్లెలో పనిచూసుకొని స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై తిరిగి వెళ్తున్నారు .ఆ సమయంలో పసుపు వండే యంత్రంతో వెళ్లుతున్న ట్రాక్టర్ తలకు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది తలకు తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న అతనిని చూశారు. వెంటనే ఎస్సై, సిబ్బంది తన వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఉదయానంద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోరుకోలేక మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు.

# మన్యం జిల్లా ప్రగతికి సరికొత్త బాట 'మార్ట్' : కలెక్టర్



మార్చి 4 పల్లె వెలుగు న్యూస్

కలెక్టరేట్ : మార్ట్ (మన్యం అగ్రిరూరల్ ట్రాన్స్‌ఫర్మేషన్) ప్రాజెక్టు జిల్లా ప్రగతికి సరికొత్త బాట వేయనుందని కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. కావున దీనికి సంబంధించి ప్రతి శాఖాధికారి చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికలతో వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులు, మహిళల ఆదాయం రెట్టింపు కావాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఛాంబరులో మార్టు ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రైతు సాంప్రదాయ సాగు పద్ధతుల నుంచి బయటకు వచ్చి, రైతులు క్రాప్ డైవర్సిఫికేషన్ (పంట మార్పిడి) వైపు మళ్లాలని కలెక్టర్ సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే వాణిజ్య, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల తలసరి ఆదాయాన్ని పెంచడమే 'మార్ట్' ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నీటి వినియోగం ఎక్కువగా ఉండే పంటల కంటే, భూగర్భ జలాలను పొదుపు చేసే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సేంద్రీయ వ్యవసాయం దిశగా రైతులను చైతన్యపర్చాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు 'మార్ట్' వేదిక కావాలన్నారు. వారు తయారు చేసే వస్తువులకు ఆధునిక ప్యాకేజింగ్, బ్రాండింగ్ సౌకర్యాలు కల్పించి, మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు పండించిన పంటకు మార్కెట్ లింకేజ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించి, పాల ఉత్పత్తిని లాభదాయకమైన వ్యాపారంగా మార్చాలని పేర్కొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలనకు, స్థిరమైన ఆర్థిక వృద్ధికి తోడ్పడాలన్నారు. మార్ట్' ప్రాజెక్టు జిల్లాలోని ప్రతి గ్రామీణ వృత్తిదారుడి జీవితంలో వెలుగు నింపాలని ఆయన అభిలషించారు. కోట సీతారాంపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి :కలెక్టర్‌సీతానగరం మండలం కోట సీతారాంపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఒక సంపూర్ణ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఛాంబరులో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య, సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు చేశారు. రైతులు తక్కువ శ్రమతో అధిక దిగుబడి, రాబడినిచ్చే పంటల వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు ప్రోత్సహించాల న్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయేతర కుటుంబాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి ద్వారా కోళ్ల పెంపకం వంటి వాటి ద్వారా ఆదాయ వనరులను పెంచాలని సూచించారు. పరిశ్రమల శాఖ ద్వారా నిరుద్యోగులను గుర్తించి వారికి కొత్త యూనిట్ల స్థాపనలో తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. పాడి పశువులు ఉన్న కుటుంబాలకు కేవలం పాలు అమ్మడమే కాకుండా, పన్నీరు వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇచ్చి, అధిక ఆదాయం పొందేలా చూడాలని సూచించారు. గ్రామంలో ఫిష్ ట్యాంకులను ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని, అలాగే, పారిశుధ్యంలో గ్రామం ప్రథమ స్థానంలో ఉండాలని, దోమల నివారణకు గంబూషియా చేపలను నీటి నిల్వల్లో విడిచిపెట్టాలని ఆదేశించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. శత శాతం టీకాలు వేయడం జరిగిందని డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.భాస్కరరావు కలెక్టరుకు వివరించారు. ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా అందించే పథకాల వివరాలను అందరికీ అర్ధమయ్యేలా వీడియోను చిత్రీకరించి గ్రామంలో ప్రదర్శించాలని, సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డిపిఒ టి.కొండలరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎస్.మన్మధరావు, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు కె.రామచంద్రరావు, ఎం.సుధారాణి, జిల్లా మత్స్య శాఖాధికారి టి.సంతోష్ కుమార్, ఎపిఎంఐపి వి. రాధాకృష్ణ, పలు జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

అమరావతి బ్యూరో :



అంగన్‌వాడీల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. అంగన్‌వాడీలను అర్ధరాత్రి వేళ అరెస్టు చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హామీలు అమల్జేయాలని అడిగితే మహిళలని చూడకుండా మగ పోలీసులతో అరెస్ట్ చేయించడం అమానుషమని పేర్కొన్నారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాల సంగతేమిటని అడిగితే జైళ్లలో పెట్టడమా ఈ ప్రభుత్వ విధానం అని ప్రశ్నించారు. న్యాయబద్ధమైన అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలుకు మార్గదర్శకాలు వెంటనే రూపొందించాలన్నారు.

# రాష్ట్రంలో జీవాలకు మేత, వైద్యం, బీమా

మార్చి 4 పల్లె వెలుగు న్యూస్

మన రాష్ట్రంలో రెండు కోట్ల 50 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయి. ఐదు వేల ప్రాథమిక సహకార సంఘాల్లో లక్ష మందికి పైగా సభ్యులు ఉన్నారు. నాలుగు లక్షల కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి బతుకుతున్నాయి. గ్రామ స్థాయిలో సొసైటీలు, జిల్లా స్థాయిలో యూనియన్లు, రాష్ట్ర స్థాయిలో ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలలో భాగంగా పరిశ్రమల పేరుతో జరుగుతున్న భూసమీకరణ వల్ల మేత కొరత ఏర్పడుతున్నది. వలసలు వెళ్ళి లక్షలాది రూపాయలు మేత కొనుగోలుకు ఖర్చు పెడుతున్నారు. సంవత్సరానికి సగం రోజులు వలసల్లోనే గడుపుతున్నారు. యురోపియన్ దేశాలతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల వలన జీవాల మాంసం దిగుమతి అవుతుంది. ఇక్కడి గొర్రెల రైతులు నష్టపోతారు. బలమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలే నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రభుత్వ విధానాలు ఉపయోగపడకపోగా పెంపకందారులకు జీవన్మరణ సమస్యగా మారుతున్నాయి. అమలు కాని హామీలు–జీవోలు–పథకాలు. ఏ ప్రభుత్వం వచ్చినా ఇచ్చిన హామీలు, జీవోలు అమలు కావడం లేదు. గొర్రెలు, మేకల ప్రాథమిక సహకార సంఘాలకు 559, 1016 జీవోల ప్రకారం 5 నుండి 25 ఎకరాల స్థలం కేటాయించాల్సి ఉన్నా అమలు కావడం లేదు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎమ్) స్కీంలోని కోటి రూపాయల యూనిట్లు నిజమైన సాధారణ పెంపకందారులకు ఉపయోగపడలేదు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్.సి.డి.సి) ద్వారా వచ్చిన 88 కోట్లు గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకున్నది. ప్రస్తుత ప్రభుత్వం వాటి ప్రస్తావనే చేయలేదు. ఉపాధి హామీ ద్వారా షెడ్ల నిర్మాణం పెంపకందారులకు నామమాత్రంగా అమలు జరుగుతున్నది. మందులు, సిబ్బంది లేకుండానే ఇటీవల పశు వైద్య శిబిరాలను ప్రచార ఆర్భాటంగా జరిపారు. 50 సంవత్సరాలు నిండిన బిసిలకు పెన్షన్ ఇస్తామన్న కూటమి హామీ ఎటు పోయిందో తెలియదు. డాక్టర్లు ఉండరు–మందులు లేవు..నియోజకవర్గానికి ఒక అంబులెన్స్‌ని కేటాయించినా తగినన్ని మందులు లేవు. డాక్టర్లు, సిబ్బంది ఉండరు. వారు 24 గంటలు అందుబాటులో ఉండాలి. కానీ అది జరగడంలేదు. ఆర్.ఎస్.కె లకు 5 వేల రూపాయల మందుల ఊసే లేదు. గొర్రెలు మేకల సంఖ్యకు అనుగుణంగా మందులు లేవు. నట్టల నివారణ మందులు సంవత్సరానికి నాలుగు సార్లు ఇవ్వాలి. ఒక్కసారి ఇస్తున్నారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అయినా టీకాల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు కాలేదు.



300కి పైగా డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2026 జులై నాటికి అధికారులు, డాక్టర్ పోస్టులు మరికొన్ని ఖాళీలు ఏర్పడతాయి. ధీమా లేని బీమా...పశు బీమా పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి పెంపకందారుల నుండి డబ్బులు వసూలు చేయడం అన్యాయం. ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకుని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరైనది కాదు. గతంలో ఈ కంపెనీలు అనేక టెక్నికల్ కారణాలతో పెంపకందారులకు క్లెయిమ్‌లను పరిష్కారం చేయకుండా ఎగ్గొట్టాయి. నిబంధనలు సడలించి బీమాకు బడ్జెట్ కేటాయించి రూ.10 వేలు నష్టపరిహారం ఇప్పించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి. పోరాటమే మార్గం. వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అడగనిదే అమ్మయినా పెట్టదు. పాలకులను ప్రశ్నించకపోతే పట్టించుకోరు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కావాలన్నా, మనం సాధించుకున్న హక్కులు నిలబెట్టుకోవాలన్నా పోరాటమే మార్గం. గొర్రెలు మేకలు పెంపకందారుల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి. ప్రతి పెంపకందారునికి 50 శాతం సబ్సిడీతో రూ.ఐదు లక్షలు రుణం ఇచ్చే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలి. పశువైద్యశాలలు, ఆర్.ఎస్.కె (రైతు సేవా కేంద్రాల)లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేయాలి. గొర్రెలు మేకలన్నిటికీ ఉచిత ఇన్సూరెన్స్ ద్వారా పశు నష్టపరిహారం రూ.10,000 ఇవ్వాలి. సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు, అన్ని రకాల టీకాలు ఇవ్వాలి. గొర్రెల సహకార సంఘాలకు ఎన్.సి.డి.సి ఇచ్చిన 88 కోట్ల నిధులను విడుదల చేయాలి. 90 శాతం సబ్సిడీతో ఉపాధి హామీ నిధులతో షెడ్లు నిర్మించాలి. మందలను నిలుపుకోవడానికి వలలు ఇవ్వాలి. 50 సంవత్సరాలు నిండిన పెంపకందారునికి పెన్షన్ మంజూరు చేయాలి. ఆర్.ఎస్.కె లకు నెలకు పదివేల రూపాయల విలువైన నాణ్యమైన మందులు ఇవ్వాలి. గొర్రెల పెంపకందారుల రక్షణ కోసం సామాజిక రక్షణ చట్టం తేవాలి. పెంపకందారులకు ఎక్స్‌గ్రేషియా పథకాన్ని పునరుద్ధరించి ప్రమాదంలో మరణిస్తే 20 లక్షలు, సాధారణ మరణాలకు రూ.10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. స్థానికంగా మేత, నీటి వసతి కల్పించి వలసలు నివారించాలి. టి.ఎం.ఆర్ దాణాను సబ్సిడీపై ఇప్పించాలి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి మార్చి 4న విజయవాడలో జరిగే ధర్నాలో గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొనాలి.ధీమా లేని బీమా...పశు బీమా పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి పెంపకందారుల నుండి డబ్బులు వసూలు చేయడం అన్యాయం. ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకుని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరైనది కాదు. గతంలో ఈ కంపెనీలు అనేక టెక్నికల్ కారణాలతో పెంపకందారులకు క్లెయిమ్‌లను పరిష్కారం చేయకుండా ఎగ్గొట్టాయి. నిబంధనలు సడలించి బీమాకు బడ్జెట్ కేటాయించి రూ.10 వేలు నష్టపరిహారం ఇప్పించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి. పోరాటమే మార్గం. వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అడగనిదే అమ్మయినా పెట్టదు. పాలకులను ప్రశ్నించకపోతే పట్టించుకోరు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కావాలన్నా, మనం సాధించుకున్న హక్కులు నిలబెట్టుకోవాలన్నా పోరాటమే మార్గం. గొర్రెలు మేకలు పెంపకందారుల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి. ప్రతి పెంపకందారునికి 50 శాతం సబ్సిడీతో రూ.ఐదు లక్షలు రుణం ఇచ్చే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలి. పశువైద్యశాలలు, ఆర్.ఎస్.కె (రైతు సేవా కేంద్రాల)లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది పోస్టులన్నీ భర్తీ చేయాలి. గొర్రెలు మేకలన్నిటికీ ఉచిత ఇన్సూరెన్స్ ద్వారా పశు నష్టపరిహారం రూ.10,000 ఇవ్వాలి. సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు, అన్ని రకాల టీకాలు ఇవ్వాలి. గొర్రెల సహకార సంఘాలకు ఎన్.సి.డి.సి ఇచ్చిన 88 కోట్ల నిధులను విడుదల చేయాలి. 90 శాతం సబ్సిడీతో ఉపాధి హామీ నిధులతో షెడ్లు నిర్మించాలి. మందలను నిలుపుకోవడానికి వలలు ఇవ్వాలి. 50 సంవత్సరాలు నిండిన పెంపకందారునికి పెన్షన్ మంజూరు చేయాలి. ఆర్.ఎస్.కె లకు నెలకు పదివేల రూపాయల విలువైన నాణ్యమైన మందులు ఇవ్వాలి. గొర్రెల పెంపకందారుల రక్షణ కోసం సామాజిక రక్షణ చట్టం తేవాలి. పెంపకందారులకు ఎక్స్‌గ్రేషియా పథకాన్ని పునరుద్ధరించి ప్రమాదంలో మరణిస్తే 20 లక్షలు, సాధారణ మరణాలకు రూ.10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. స్థానికంగా మేత, నీటి వసతి కల్పించి వలసలు నివారించాలి. టి.ఎం.ఆర్ దాణాను సబ్సిడీపై ఇప్పించాలి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి మార్చి 4న విజయవాడలో జరిగే ధర్నాలో గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొనాలి.స్థానికంగా మేత, నీటి వసతి కల్పించి వలసలు నివారించాలి.

# ప్రభుత్వాలు, వ్యవస్థ-నేరం చట్టబద్ధమౌతున్న కాలం

మార్చి 4 పల్లె వెలుగు న్యూస్

ప్రభుత్వాలు, పాలనా వ్యవస్థలు, చట్టాలు, న్యాయ వ్యవస్థ–ఇవన్నీ సమాజంలో సామాన్యులకి నేరస్తుల నుండి, దుర్మార్గాల నుండి రక్షణ కల్పించడానికి ఏర్పడ్డాయని మనం పుస్తకాల్లో చిన్నప్పుడు చదువుకున్నాం. ఇప్పుడు బిజెపి పాలనలో దీనిని తిరగ రాయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇప్పుడు బిజెపి–పాలిత రాష్ట్రాల్లో నేరాలను చట్టబద్ధం చేస్తున్నారు. కొన్ని కోర్టు తీర్పులు కూడా ఇదే కోవలో వెలువడుతున్నాయి. ఇటీవల సుప్రీం కోర్టు ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠ్యపుస్తకాల్లో న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి రాసిన భాగాలను తొలగించాలంటూ ఆదేశాలిచ్చింది. మొత్తం న్యాయ వ్యవస్థనే అప్రదిష్ట పాలు చేసేదిగా ఉన్న ఆ భాగాలను సిలబస్‌లో చేర్చడం మీద మండిపడింది. అంతవరకూ అర్థం చేసుకోవచ్చు. కాని న్యాయ వ్యవస్థ నిష్పాక్షికతను, రాజ్యాంగ బద్ధతను ప్రశ్నార్థకం చేస్తున్న తీర్పులు వెలువడడం లేదా? ముఖ్యంగా బిజెపి–పాలిత రాష్ట్రాల్లో మానభంగం కేసుల్లో నిందితులకు బెయిల్ అలవోకగా లభించడం, మరోపక్క ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసనను తెలియజేసినందుకు ఉపా చట్టం కింద నిర్బంధించిన వారికి ఏళ్ళ తరబడి బెయిల్ రాకపోవడం వంటివి పరిపాటి అయిపోలేదా? తాజాగా చత్తీస్‌గఢ్ హైకోర్టు ఒక మానభంగం కేసులో వెలువరించిన తీర్పు న్యాయాన్నే అవహేళన చేసేవిధంగా ఉంది. 2004 లో నమోదైన కేసు విషయంలో ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడు తీర్పు వెలువడింది. ఇంత ఆలస్యం జరగడమే ఒక అన్యాయం. కాగా ఆ తీర్పు కూడా అన్యాయంగానే ఉంది. వాసుదేవ్ గోండ్ అనే వ్యక్తి ఒక మైనర్ బాలికను ఎత్తుకుపోయి మానభంగం చేశాడన్నది ఆరోపణ. అత్యంత క్రూరంగా నిందితుడు ఆ అమ్మాయి కాళ్ళు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అతడు ఆ అమ్మాయిని గదిలో పెట్టి బంధించాడు. చాలా సేపు తర్వాత గాని ఆ అమ్మాయి అక్కడుందన్న సంగతిని తల్లిదండ్రులు కనుక్కో లేకపోయారు. జిల్లా కోర్టు నిందితుడిని నేరస్తుడిగా పరిగణించింది. కాని ఈ నేరం కింద ఉన్న కనీస శిక్షను మాత్రమే. అంటే, ఏడు సంవత్సరాల జైలుశిక్షను మాత్రమే విధించింది. ఏడాది తిరగకుండానే అతగాడు బెయిల్‌పై బైటకు వచ్చాడు. అతడి అప్పీలును హైకోర్టు 20 ఏళ్ళ తర్వాత మాత్రమే విచారించింది. అంటే ఈ కాలమంతా నేరస్తుడు దర్జాగా బైట తిరుగుతున్నాడు. వైద్య నిపుణుల నివేదిక చాలా స్పష్టంగా మానభంగం జరిగినట్టు ధృవీకరించింది. కాని హైకోర్టు చాలా విచిత్రంగా ఆ బాలిక కన్యత్వం చెడినట్టు ఎక్కడా నిర్ధారణ కాలేదు గనుక జరిగినది మానభంగం కాదని, కేవలం అందుకోసం జరిగిన ప్రయత్నం మాత్రమేనని చెప్పి శిక్షా కాలాన్ని సగానికి తగ్గిస్తూ తీర్పు చెప్పింది. గతంలో ఎన్నో కేసుల్లో సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చినవి ఉన్నాయి. పాక్షిక ప్రవేశం జరిగినా దానిని మానభంగంగానే పరిగణించాలని చట్టాలు స్పష్టంగా చెప్తున్నాయి. కాని చత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పు వాటికి పూర్తి భిన్నంగా వెలువడింది. న్యాయ వ్యవస్థలో సైతం ఎంతగా పితృస్వామ్య దురహంకారం పేరుకు పోయిందో ఈ తీర్పు ఒక ఉదాహరణగా ఉంది. కామంతో కళ్ళు మూసుకు పోయిన మృగాలకు వత్తాసు పలికేలా ఈ తీర్పు ఉంది. ఇక కుల దురహంకార హత్యల ఉదంతాలు ఇటీవల కాలంలో పెరిగిపోవడాన్ని మనం చూస్తూనే వున్నాం. తాజాగా మన రాష్ట్రంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన హత్య ఇందుకు



ఉదాహరణ. అయితే, గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వం కులదురహంకారులకు ఊతం ఇచ్చేలా చట్టసవరణకు పూనుకుంది. గుజరాత్ వివాహ రిజిస్ట్రేషన్ చట్టం 2006ను సవరించడానికి గుజరాత్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదన ప్రకారం వివాహం చేసుకోబోయే వారు తమ దరఖాస్తులో తల్లిదండ్రులకు తమ వివాహం గురించి తెలియజేసినట్టు ధృవీకరించాలి. అంతే కాదు, అధికారులు ఆ విషయాన్ని ఆ తల్లిదండ్రులతో ముందుగా ఆ విషయాన్ని గురించి మాట్లాడి వారిని అప్రమత్తం చేయాలి. యుక్తవయస్సు వచ్చినవారు తమ జీవిత భాగస్వాములను స్వేచ్ఛగా ఎంచుకునే హక్కును ఈ సవరణ ద్వారా నిరాకరించడానికి గుజరాత్ ప్రభుత్వం పూనుకుంది. లవ్ జిహాద్‌ను నివారించడానికే ఈ సవరణ తెస్తున్నట్టు ఒక మంత్రివర్యులు చెప్తూ సమర్థించుకున్నారు. లవ్ జిహాద్ అనేదే మతాంతర వివాహాలను అడ్డుకోడానికి హిందూత్వ వాదులు ముందుకు తెచ్చిన ప్రచారం. ఈ దేశంలో కులంతో, మతంతో నిమిత్తం లేకుండా యువజనులు తమ వివాహం విషయంలో స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కు కలిగివున్నారు. కాని మనువాదుల హిందూత్వ సిద్ధాంతం ఆ హక్కును కాలరాసి విద్వేషాలను రెచ్చగొట్టడానికి లవ్ జిహాద్ ప్రచారం చేపట్టింది.

# ఢిల్లీ లిక్కర్ కేసులో త్రిశూల వ్యూహానికి చావుదెబ్బ


**మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

ఢిల్లీ లిక్కర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా 23 మంది నిందితులపై ఆరోపణలు కొట్టివేస్తూ రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు దేశాన్ని కుదిపేసింది. మరీ ముఖ్యంగా త్రిశూల వ్యూహంతో ప్రతిపక్షాలపై ఇడి, సిబిఐ, ఐటి లను ఉసిగొల్పుతున్న మోడీ సర్కారుకు షాక్ తగిలింది. తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై మరో విధంగా సెగ తగిలింది. ఎందుకంటే రెండు రాష్ట్రాలలో అప్పుడూ ఇప్పుడూ పాలక పార్టీలలో, కూటములలో వున్న రాజకీయ నేతల గతం, భవితవ్యం ఈ కేసుతో ఎంతగానో ముడిపడి నడిచాయి. అప్పుడూ ఇప్పుడూ అవినీతి కేసులు ఎదుర్కొంటున్న నేతలపైనా ఈ తీర్పు ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న అంచనాలు కూడా వున్నాయి. సిబిఐ ఎలాగూ ఢిల్లీ కోర్టు తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేస్తానని ప్రకటించింది. 2009 నాటి 2జి కేసు ఇంకా ఒక కొలిక్కిరాని పరిస్థితిలో లిక్కర్ స్కామ్ ఇప్పటికిప్పుడు ఏదో తేలిపోతుందన్న అభిప్రాయం ఎవరికీ లేదు. అంటే ఏళ్ల తరబడి సాగే జాబితాలో మరో కేసు చేరుతుందన్నమాట. తీర్పు వచ్చాక అరవింద్ కేజ్రీవాల్ తన నిర్దోషిత్వం నిరూపితమైందని కన్నీటి పర్యంతమవడం చూశాం. ఈ తప్పుడు కేసు మోపి శాసనసభ ఎన్నికల్లో తమను దుష్ప్రచారాలతో ఓడించిన బిజెపి ఇప్పుడు మళ్లీ ఎన్నికలకు సిద్ధమా అని ఆయన సవాలు చేశారు. బిఆర్ఎస్ మాజీ నేత, కెసిఆర్ కుమార్తె కవిత కూడా న్యాయం జరిగిందని చెప్పడం ఒకటైతే మాతృ సంస్థతో కుటుంబంతో ఆమె రాజకీయ వివాదం రకరకాల రూపాల్లో వ్యక్తమవుతున్న స్థితి. 2023 చివర జరిగిన ఎన్నికల్లో తమపై వ్యతిరేక ప్రచారానికి బిజెపి ఈ కేసు కారణమైందని కేజ్రీవాల్ లాగే కెటిఆర్ కూడా అనడాన్ని కవిత తప్పు పట్టడం ఆశ్చర్యమే. ఎందుకంటే బిఆర్ఎస్ కీలక నేతల తప్పిదాలు చాలా వున్నప్పటికీ లిక్కర్ స్కామ్ ప్రభావమే లేదనడం బిజెపి వాదనకు దగ్గరగా వుంటుంది. ఇక ఎ.పి పాలక కూటమి నేతలు ఇంతవరకూ దీనిపై నోరు విప్పిన దాఖలాలు లేవు. వివిధ మీడియాలు కూడా వాటి వాటి తీరును బట్టి స్పందించడం ఊహించిందే. రాష్ట్రాధినేతలతో చెలగాటం.. దేశ చరిత్రలో తొలిసారిగా ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వ నిరంకుశత్వం పరాకాష్టకు చేరింది. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, శిబు సొరేన్, మధు కోడా తదితరులు రకరకాల సందర్భాల్లో వివిధ కేసులలో జైలుకు వెళ్లిన మాట నిజమేగానీ వారు పదవులకు రాజీనామా చేసి లేదా కోల్పోయి వెళ్లారు. ఇక్కడ అధికార హోదాలోనే వెళ్లడం ఇదే తొలిసారి. లిక్కర్ స్కాం అనే దర్యాప్తులో వరుసగా అనేకమందిని అరెస్టు చేయడం ఒక ఎత్తయితే ఎన్నికల ప్రకటన జరిగాక రాజ్యాంగ పదవిలో వున్న అది కూడా దేశ రాజధాని ప్రాంతాన్ని పాలిస్తున్న కీలక నేతను వెంటబడి నిర్బంధించడం రాజ్యాంగ విలువలకే ప్రమాదమైంది. దానికి ముందు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను కూడా అలాగే అరెస్టు చేశారు. ఇదే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ శిసోడియా అప్పటికే జైలులోనే వున్నారు. సిబిఐ, ఇడి లను ఫెడరల్ ఏజన్సీలు (కేంద్ర సంస్థలు) అని సంబోధిస్తుంటారు. వీటికి ఆదాయపు పన్ను శాఖ ఐటిని జోడించి ప్రత్యర్థులపై ప్రయోగించడమే త్రిశూల వ్యూహంగా పేరొందింది. హిందుత్వ త్రిశూల రాజకీయాలకు తోడైంది. లిక్కర్ వ్యవహారంలో ఏం జరిగిందనేదానికీ కేజ్రీవాల్ అరెస్టుకూ ఏ సంబంధం లేదు. ఆప్ అధినేతగా ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ దీనికి బాధ్యత వహించవలసి వుంటుందని సుప్రీం కోర్టులో ఇడి అధికారులు వాదించారు. ఆప్ పార్టీని ఒక కంపెనీగా అభివర్ణించారు. మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ 4లో కంపెనీది బాధ్యత అన్నారు గనక ఆప్ నాయకుడుగా



కేజ్రీవాల్ శిక్షార్హుడనేది వారి ఏకైక వాదన. అప్రూవర్లుగా మార్చుకున్న వారు ఇచ్చిన సాక్ష్యాలంటూ కొన్ని చూపించారు. అప్పట్లో వైసిపి ఎంపీగా వుండి తర్వాత టిడిపిలో చేరిన లిక్కర్ వ్యాపారాధినేత మాగుంట శ్రీనివాసరెడ్డి తాను కేజ్రీవాల్‌ను కలుసుకుని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాను కలుసుకోవడం కోసం లేఖ రాయించుకున్నానని చెప్పినదాన్నే సాక్ష్యంగా చూపారు. వాస్తవానికి ఒక ఎంపీగా ఆయన పదే పదే కలవాలని అడిగిన మీదట ఒక ట్రస్టు ఏర్పాటుపై లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవడానికి లేఖ ఇచ్చి పంపాననీ దానికి దీనికీ ఏ సంబంధం లేదని కేజ్రీవాల్ చెబుతూనే వచ్చారు. విధాన నిర్ణయాల్లో తప్పొప్పులు, వాటి వల్ల లబ్ధిదారులు ఎవరనేది ఒకటైతే ఆ సాకుతో ఏ నిర్దిష్ట ఆధారాలు లేకుండా చెప్పుడు కథనాలతో క్విడ్ ప్రోకో పేరిట ఎలా రాజ్యాంగ పదవిలో వున్నవారిని అరెస్టు చేస్తారని జడ్జి జితేంద్ర సింగ్ గడ్డిపెట్టారు. పైగా ఈ చెప్పేవారు కూడా నిందితులో జరిగినదాంట్లో భాగస్వాములో అయినప్పుడు అసలు ఆ మాటలకు విలువెంతని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చేసుకునే రాజకీయ ఆరోపణలను న్యాయపరమైన ఆధారాలుగా చూపిస్తే కోర్టులు ఎలా సంతృప్తి చెందుతాయని వ్యాఖ్యానించారు. కవితకు సంబంధించి కూడా అరబిందో కంపెనీ శరశ్చంద్రారెడ్డితో లావాదేవీలు, ఇచ్చి పుచ్చుకోవడాలు బ్యాంకు ఖాతాలలో అధికారికంగా జరిగినప్పుడు దర్యాప్తు చేసి తేల్చిందేమిటని కూడా అడిగారు. అన్నిటినీ మించి సౌత్‌గ్రూప్ (దక్షిణాది బృందం) ఇచ్చిన పత్రం మేరకే లిక్కర్ విధానం తయారైందని ఎలా ఎక్కడ నిరూపించలేదని కూడా ఆక్షేపించారు. ఇలాంటి అనేక కారణాల వల్ల కేసు నిలిచేది కాదని దర్యాప్తు సంస్థలు రాజకీయ సాధనాలు కాకూడదని జడ్జి అన్న మాట చాలా కాలంగా ప్రతిపక్షాలు, న్యాయకోవిదులు హెచ్చరిస్తున్నదే. ఇందుకుగాను దర్యాప్తు అధికారులపై శాఖాపరమైన చర్య తీసుకోవాలని కూడా జడ్జి ఆదేశించారు. ఆప్ పై అదే కక్ష..మామూలుగా ఒక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఢిల్లీకి లెఫ్టినెంట్ గవర్నర్ వుంటారు. అయితే ఆయనే స్వయంగా కేజ్రీవాల్ ప్రభుత్వంపై కేసు పెట్టాలని ఆదేశించడంతో అనుమతి ప్రశ్న లేకుండా పోయింది. ఆ తర్వాత కాలంలో చాలా ఉత్తర ప్రత్యుత్తరాలు, విచారణలు జరిగినా నిర్దిష్టంగా నిరూపితమైంది లేదు. కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆధారాలేమీ లేవు. అసలు ఈ స్కామ్ అనబడేదాని ద్వారా వచ్చిందని చెబుతున్న మొత్తం వంద కోట్లు, ఇతరత్రా కలిపి ఇది రెండు వందల కోట్లు చూపిస్తున్నారు. వందలో నలభై కోట్లు గోవాలో ఎన్నికల కోసం పంపించారని ఆరోపణ. తన కంచుకోట వంటి ఢిల్లీలో చోటు లేకుండా చేయడమేగాక నెమ్మదిగా గుజరాత్‌లోనూ గోవాలోనూ కూడా సవాలు చేశారనేది ఆప్ పై బిజెపి ప్రత్యేక కక్ష. దేశమంతా తాము పాలిస్తుంటే ఆ పాలన జరిగే చోటును మరెవరో పాలించడం మోడీ బృందం ఎన్నడూ భరించలేకపోయారు. మధ్యతరగతి మద్దతుతో పట్టణ ప్రధానమైన సంస్కరణలతో కొంత సమాంతర పాలన అందించిన ఆప్ దేశ రాజకీయ పటంలో ఒక స్థానం సంపాదించుకుంది. నిజానికి ప్రాంతీయ పార్టీగా మొదలై జాతీయ పార్టీగా ఎదిగిన ప్రత్యేకత దానిది. చాలా ప్రాంతీయ పార్టీలలో వలె ఒక నాయకుడి కుటుంబమే చక్రం తిప్పే సంస్కృతి ఆప్‌లో లేకపోవడం ఒక విశేషం. కేజ్రీవాల్ పాత్రనే ప్రధానంగా వున్నా పంజాబ్‌లో గెలిచిన తర్వాత అదీ కొంత మారింది. ఢిల్లీ ఓటర్లు కూడా శాసనసభకు ఆప్‌నూ లోక్‌సభకు బిజెపిని గెలిపిస్తూ మిశ్రమ చిత్రం సృష్టించారు. ఈ ద్వంద్వత్వం చాలా కాలం ఆప్ పైనా ప్రభావం చూపింది. కేజ్రీవాల్ ఆంజనేయ దండకంతో సహా కొన్ని ప్రయోగాలు చేశారు. కానీ బిజెపికి లోబడిపోతే భవిష్యత్తు వుండదనే వాస్తవం ఆయన గ్రహించగలిగారు. అందుకే తమపై దాడిని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించడానికి ఆయన దేశమంతా పర్యటించారు. ఇండియా వేదికతో సహా పలు ప్రతిపక్ష సమావేశాలకు హాజరైనారు. కేంద్ర నిరంకుశత్వంపై పోరాటంలో పాలు పంచుకున్నారు. ఇవన్నీ సహజంగానే మోడీకి మింగుడు పడలేదు. పైగా కేజ్రీవాల్ రాజకీయాలకు తన భక్తిని జోడించి గుళ్లు కూడా తిరగడం మరింత ఆందోళన కలిగించింది. మౌలికంగా అవినీతిపై పోరాటం నినాదంతో పుట్టి పెరిగిన ఆప్ నేతపైనే ఆరోపణలు తెచ్చి అడ్డు తొలగించుకోవడానికి ఇది పూర్వ రంగం. ఈ సమయంలో కాంగ్రెస్ కూడా మోడీ క్రీడకు వంత పాడటంతో ఢిల్లీ మళ్లీ బిజెపి వశమైంది. ఇప్పుడు కేసు కొట్టివేసిన తర్వాత కూడా కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా బిజెపికి సానుకూలంగా వుండటం వల్లనే కేజ్రీవాల్‌ను వదలివేశారని ఆరోపిస్తున్నారు! కేరళలో వామపక్ష ప్రభుత్వంపైనే అలాంటి ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్‌కు ఇదేమంత పెద్ద విషయం? బిజెపి మత రాజకీయాలపై ఏకోన్ముఖ పోరాటం కన్నా స్వప్రయోజనాలకే ఆ పార్టీ పెద్ద పీట వేయడం జరుగుతూ వస్తున్నది. మోడీ కేరళలోనూ ఇలాగే చేయబోయి భంగపడ్డారని గుర్తుపెట్టుకోవాలి. ద్వంద్వనీతికి శృంగభంగం..2024లో కేజ్రీవాల్ అరెస్టుకు ముందు రోజే న్యూస్18 సమిట్‌లో మాట్లాడుతూ మోడీ కేంద్ర సంస్థలు చర్యలు తీసుకోలేదని అంతకు ముందు అనేవారనీ, తన హయాంలో చర్య తీసుకుంటే గోల చేస్తున్నారని అపహాస్యం చేశారు. ఆయన హయాంలో అవినీతి పేరిట అరెస్టు చేసిన వారిలో 95 శాతం ప్రతిపక్షానికి చెందినవారే. అదే తమతో కలిస్తే 'వాషింగ్ పౌడర్ నిర్మా' అని చలోక్తి కూడా పుట్టింది. ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపికి వేల కోట్లకు పైన వచ్చినట్టు అధికారికంగా వెల్లడైంది. సరిగ్గా ఏ సంస్థలపైన ఇడి, సిబిఐ, ఐటి దాడులు జరిగాయో వాటినుంచే వందల వేల కోట్లు బిజెపి కి ముట్టాయని లెక్కలతో సహా తేలింది. ప్రధానికి సన్నిహితుడైన గౌతం అదానీ నిర్వాకాలపై అంతర్జాతీయ నివేదిక వస్తే విచారణ చేయకుండా మరింత వెసులుబాటు కల్పించారు. అమిత్ షా తనయుడైన జైషాపై ఆరోపణలు వస్తే ప్రచురించిన మీడియాపై చర్య తీసుకున్నారు. ఇప్పుడు అమెరికాలోనే అదానీ కంపెనీపై ఆరోపణల పరంపర వస్తే అడ్డుచక్రం వేశారేగానీ చర్య తీసుకోలేదు. ఎప్‌స్టీన్ ఉదంతంలో బయటపడిన వారిపై చర్య కాదు కదా చర్చ కూడా లేదు. ఎన్నికల సంఘం కూడా వారి కనుసన్నల్లో పని చేసే పద్ధతి తీసుకొచ్చి సర్, ఓట్ల తారుమారు ఆరోపణలతో రాజ్యం నడిపిస్తున్నారనే విమర్శలు ఖాతరు చేయడం లేదు. సుప్రీం కోర్టు మాజీలకు పదవులిచ్చి, మరికొందరిని అదరగొట్టి న్యాయాన్ని తమకు అనుకూలంగా మల్చుకున్నారు. అసలు న్యాయ వ్యవస్థపైనే అవినీతి ముద్రతో పాఠం చెప్పాలనుకుని దెబ్బతిన్నారు. ఈ మొత్తం నిరంకుశత్వ పోకడ, ప్రజాస్వామ్యంపై దాడి ప్రత్యక్ష ప్రసారంలా జరిగిందే. ఇప్పటికైనా దానికి జడ్జి జితేంద్ర సింగ్ ధైర్యంగా అడ్డుకట్ట వేశారు. తర్వాత ఏం జరుగుతుందనేది మరో కథ. ఆంధ్ర, తెలంగాణలతో సహా వివిధ చోట్ల నడుస్తున్న రాజకీయ అవినీతి కేసులు ఏవి ఎలా ముగుస్తాయనేది చూడవలసిందే. ఇక ఢిల్లీ హైకోర్టులో సిబిఐ వాదనలు, తీర్పులు ఎలా వుంటాయనేది వెండి తెరపై చూడవలసిందే.

# స్వచ్ఛ రథం ను ప్రారంభించిన డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**పల్లెవెలుగు బేతంచెర్ల (మార్చి 4):--**

బేతంచర్ల పట్టణంలో ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కీలకమైన చర్య ప్రారంభమైంది. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన “స్వచ్చ రథం” వాహనాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “తుక్కు ఇవ్వండి-- సరకులు తీసుకోండి” అనే నినాదంతో ఈ స్వచ్చ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుంది. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను, రథం సిబ్బంది అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవ హరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వచ్చత కార్యక్రమాల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే వ్యర్థాల సరైన నిర్వహణ తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు .ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శుభ్రత మరింత మెరుగు పడటమే కాకుండా,పర్యావరణ పరిరక్షణకు కూడా గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెస్తాం



**మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

కడపఅర్బన్ జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాలకు జాతీయ, ప్రపంచ స్థాయిలో కీర్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి చేస్తున్నామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా టూరిజం కౌన్సిల్ చైర్మన్, కలెక్టర్‌తోపాటు జెసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గండికోట ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గండికోట పర్యాటక కేంద్రం అభివృద్ధి పథకంలో భాగంగా చేపట్టే అన్ని రకాల పనులకు సంబంధించి మ్యాపులను, డిజైన్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో కమిషనర్ రాకేష్ చంద్రం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ఏడుకొండలు, హౌసింగ్ పీడీ రాజారత్నం, ఎపి?టిడిసి నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కన్సల్టెంట్లు, జిఎస్‌డబ్ల్యు జిల్లా అధికారి మైథిలి, ఇండోన్మెంట్ ఎసి శంకర్ బాలాజీ, కాంట్రాక్ట్ ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రీసర్వే పనులను చురుగ్గా చేపట్టాలి.. కడప : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను జిల్లాలో ప్రణాళిక ప్రకారం చురుగ్గా చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర రాజధాని నుంచి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సిసిఎల్ఎ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి కలెక్టర్‌తో పాటు జెసి హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లాలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో విసి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న రీసర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్‌లో భాగంగా సేల్, సబ్ డివిజన్, జాయింట్ ఎల్‌పిఎం తదితర వ్యక్తిగత వివరాలలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఇడి శాంతరాజు, సంబందిత సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం మౌనం వీడాలి

**ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా నిలవాలి**

**యుద్ధం వద్దు శాంతి ముద్దు సిపిఎం పోస్టర్ ఆవిష్కరణ**

**కడప అర్బన్ :**




అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో ఇరాన్ పై సాగిస్తున్న అక్రమ అమానుష దాడుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మౌనం విడనాడాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి. అన్వేష్ సూచించారు. బుధవారం నగరంలోని సిపిఎం కార్యాలయం వద్ద ఇరాన్ పై యుద్ధం ఆపాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దనే పేరుతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ భీకర దాడి ఇరాన్ సుప్రీం అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సామ్రాజ్యవాద దురహంకారంతో సాగిస్తున్న ఈ దాడులను దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని, ఇరాన్ ప్రజానీకానికి సంఘీభావంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా ప్రధాని మోడీ మారిపోవడం సిగ్గుచేటన్నారు. మోడీ మౌనం లొంగుబాటుకు సంకేతమని, ట్రంప్ మాటలకు తలాడించడమేనని వారన్నారు. దేశ ప్రజలు యుద్ధాన్ని కోరుకోవడం లేదని, యుద్ధాన్ని ఆపడానికి, శాంతిని పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఇజ్రాయిల్ నుంచి వచ్చిన తర్వాత యుద్ధం ప్రారంభమైందని, ఆ యుద్ధంలో దేశానికి ఎటువంటి పాత్ర లేదని నిర్ధారించుకోవడం మన బాధ్యతన్నారు. ప్రస్తుత పరిస్థితి ఇండియా పైన కూడా పడే ప్రభావం చూపిస్తుందని, అనేకమంది భారతీయులు ఆయా దేశాల్లో పని చేస్తున్నారన్నారు. అధికారంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అన్ని విధాల మద్దతు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇరాన్ పై దాడితో ప్రపంచ ఆర్థిక పరిస్థితి ముఖ్యంగా ఇండియా పరిస్థితి దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ పై దాడిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివకుమార్, చిన్ని, సురేష్, రఘు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

**ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**





**మహానంది, పల్లె వెలుగు**

సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరి వాడాలని మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం మహానంది మండల గాజులపల్లి గ్రామ సమీపంలోని ఆంజనేయపురం చెక్పోస్ట్ నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు, హెల్మెట్ లేని పలువురి వాహనదారులకు జరిమానాలు విధించారు. ఎస్ ఐ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే వారు ప్రతి ఒక్కరికి లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది వెంకటరమణ, కిషోర్ కుమార్, మల్లికార్జున, శేఖర్, మురళి పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు





**పల్లెవెలుగు బేతంచెర్ల (మార్చి 4):-**

శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి, శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మ వార్ల కు భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు బుధవారం లెక్కించ బడినది. ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు, దేవాదాయ ఇన్స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింప బడినది. హుండీ లెక్కింపు ద్వారా 16-12-2025 నుండి 03-03-2026 వరకు అంటే 78 రోజులకుగాను 52 లక్షల 19 వేల 831 రూపాయలు నగదు రూపంలో,7 గ్రాముల 210 మిల్లి గ్రాముల బంగారం, 651 గ్రాముల 321 మిల్లి గ్రాముల వెండి వచ్చినది అలాగే నిత్య అన్నదాన సత్రం హుండీ లెక్కింపు ద్వారా 49 వేల 145 రూపాయలు నగదు రూపేణా వచ్చింది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో, బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు, డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దులేటి స్వామి సేవా సమితి సభ్యులు మరియు అమ్మవారిశాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఆస్పరి మండల వైస్సార్సీపీ నాయకులు.**





**ఆదోని (పల్లె వెలుగు):**




ఈరోజు ఆస్పరి మండల కేంద్రంలో గాంధీ పార్క్ నందు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు వైస్సార్సీపీ నాయకులు అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. మండల నాయకులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా క్షేమం కోరే నాయకుడు మన ఎమ్మెల్యే విరుపాక్షి ఎమ్మెల్యే కు భగవంతుడు ఎల్లప్పుడూ మంచి ఆయురారోగ్యాలతో దీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసవరాజు, జడ్పిటిసి దొరబాబు, మాజీ సింగల్ విండ్ ఛైర్మెన్ గోవర్ధన్, మాజీ సింగల్ విండ్ చైర్మన్ కేశవ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, దాతత్రేయ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బిల్లెకల్ పెద్దయ్య, యూత్ ప్రెసిడెంట్ అశోక్, సర్పంచులు పుటకల మర్రి శివారెడ్డి, బినిగేరి వెంకటేష్, నాయుడు, చిగలి మునిస్వామి, తలారి వెంకటేష్, కారుమంచి శివానంద్, లక్ష్మన్న యాదవ్, మసాలా లక్ష్మన్న, మసాలా హనుమన్న,తాలూకా డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు శంకరబండ శేఖర్, ఎంపీటీసీ తిమ్మప్ప, ఎద్దు రంగన్న, తొగలగళ్ళు లక్ష్మన్న, జోహారాపురం ప్రభాకర్, మేఘనాథ్, సురేంద్ర తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల గోత్రాలు

**మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న భయంకర వ్యాధి కులం. ప్రపంచంలో ఇటువంటి కులవ్యవస్థ ఏ దేశంలోనూ లేదు. ఇక్కడి కులాధిపత్యం ఒక సామాజిక, మానసిక రుగ్మత. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లవుతున్నా ఇప్పటికీ కోట్లాది మంది అంటరానితనం, కులవివక్షతో అణచివేయబడుతూనే వున్నారు. తరాలు మారుతున్నా కులం పేరుతో జరుగుతున్న హత్యలు ఆగడంలేదు. వేరే కులం అబ్బాయిని పెళ్లి చేసుకుంటే, రక్తసంబంధీకులే తమ వారి రక్తం కళ్లజూస్తూ ప్రాణాలు హరించివేస్తున్న అమానవీయ ఘటనలు దేశవ్యాప్తంగా కోకొల్లలు. ఈ కుల వ్యవస్థ క్రూరత్వాన్ని కప్పిపుచ్చే అందమైన ముసుగు 'పరువు'. వేర్వేరు కులాల యువతీ యువకుల మధ్య చిగురించే ప్రేమను పరువు పేరుతో రాక్షసంగా చిదిమేస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 వ్యక్తిగత స్వేచ్ఛతో స్వతంత్రంగా జీవించే హక్కు కల్పించగా, ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించింది. ఈ దేశం కుల రహిత సమాజంగా రూపొందాలని, ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు తొలగిపోవాలని రాజ్యాంగం ఉద్బోధిస్తోంది. అయినా, అది సుదూర స్వప్నంగానే వుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ కుల దురహంకార హత్యల కలకలం తరచూ రేగుతూనే వుంది. తమ ఇంటి ఆడబిడ్డ వేరే కులానికి చెందిన అబ్బాయితో మాట్లాడిందనో, ప్రేమించిందనో, పెళ్లి చేసుకుందనో ఆమెను కర్కశంగా హతమారుస్తున్న దురహంకారులకు దేశంలో కొదువ లేదు. అమ్మాయిలు విద్యావంతులైనా, ఉద్యోగులైనా వారి అభిప్రాయాలకు కించిత్ విలువనివ్వని దుస్థితి ఈ ఆధునిక యుగంలోనూ రాజ్యమేలుతూనే ఉంది. ముఖ్యంగా వివాహ విషయంలో అబ్బాయిలకు ఉన్న స్వేచ్ఛ అమ్మాయిలకు లేదు. డిప్యూటీ తహశీల్దారు హోదాలో వున్న మహిళ కూడా తన ప్రేమను సఫలం చేసుకోలేకపోయిందంటే, కులం కుదుళ్లు ఎంత బలీయంగా వున్నాయో అర్థం చేసుకోవచ్చు. వేరే సామాజిక తరగతికి చెందిన వ్యక్తిని ప్రేమించి పెళ్లాడిందన్న అక్కసుతో చెల్లెలి భర్తను అత్యంత దారుణంగా రాళ్లతో కొట్టి హతమార్చిన ఉదంతం తాజాగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగింది. వాళ్లేమీ చిన్నవయసు వారు కాదు. నలభైయేళ్ల వయసులో ప్రపంచ పోకడలను అర్థం చేసుకున్న జంట. వధువు ప్రభుత్వ అధికారి. ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకున్నారు. 24 గంటలు గడవక ముందేడ వధువు సోదరులు వరుడి ఇంటికెళ్లి అతి కిరాతకంగా రాళ్లతో దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కుల దురహంకారం ఎంత తీవ్రంగా వుంటుందో ఈ సంఘటన మరోసారి వెల్లడించింది. స్త్రీ తన భాగస్వామిని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించినాడ మన కులవ్యవస్థ దానికి అవరోధంగా మారింది. కుల తత్వంతో కన్న బిడ్డలనో, వారి భర్తలనో నిర్దాక్షిణ్యంగా చంపుతున్నారంటే, మనం ఏ కాలంలో వున్నామో అర్థం కాని పరిస్థితి. ప్రతి కులదురహంకార హత్యలోనూ మరణించేది ఒక మనిషి మాత్రమే కాదు-ఆ మనిషి ద్వారా బతకాలనుకున్న ప్రేమ, తద్వారా పుట్టాల్సిన సమానత్వం, ఆ సమానత్వం ద్వారా నిర్మించుకోవాల్సిన సమసమాజం కూడా. ప్రేమ లేని సమాజంలో మిగిలేది శ్మశానం మాత్రమే. కుల మతాల మారణహోమంతో రగులుతున్న ఈ సమాజానికి శస్త్రచికిత్స తక్షణ అవసరం. కులాంతర వివాహాలు ఎక్కువగా జరగాలి. కులరహిత సమాజాన్ని ఆహ్వానించే సామాజిక చైతన్యం ప్రజల్లో రావాలి. 'ఉర్వివారికెల్ల నొక్క కంచముబెట్టి,/ పొత్తుగుడిపి కులము పొలయజేసి/ తలను చెయ్యిబెట్టి తగనమ్మ చెప్పరా' అంటూ-భూమ్మీద వున్నవారందరికీ ఒకే కంచంలో పెట్టి, కులాన్ని సర్వనాశనం జేయమని ప్రబోధించి, మానవ సౌభ్రాతృత్వాన్ని ప్రచారం చేశాడు వేమన. కరుడుకట్టిన భూస్వామ్య, పురుషాధిక్యత వేళ్లూనుకొని వున్న సమాజంలో ఇది సులభసాధ్యం కాకపోవచ్చు.



అతి కిరాతకంగా రాళ్లతో దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కుల దురహంకారం ఎంత తీవ్రంగా వుంటుందో ఈ సంఘటన మరోసారి వెల్లడించింది. స్త్రీ తన భాగస్వామిని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించినాడ మన కులవ్యవస్థ దానికి అవరోధంగా మారింది. కుల తత్వంతో కన్న బిడ్డలనో, వారి భర్తలనో నిర్దాక్షిణ్యంగా చంపుతున్నారంటే, మనం ఏ కాలంలో వున్నామో అర్థం కాని పరిస్థితి. ప్రతి కులదురహంకార హత్యలోనూ మరణించేది ఒక మనిషి మాత్రమే కాదు-ఆ మనిషి ద్వారా బతకాలనుకున్న ప్రేమ, తద్వారా పుట్టాల్సిన సమానత్వం, ఆ సమానత్వం ద్వారా నిర్మించుకోవాల్సిన సమసమాజం కూడా. ప్రేమ లేని సమాజంలో మిగిలేది శ్మశానం మాత్రమే. కుల మతాల మారణహోమంతో రగులుతున్న ఈ సమాజానికి శస్త్రచికిత్స తక్షణ అవసరం. కులాంతర వివాహాలు ఎక్కువగా జరగాలి. కులరహిత సమాజాన్ని ఆహ్వానించే సామాజిక చైతన్యం ప్రజల్లో రావాలి. 'ఉర్వివారికెల్ల నొక్క కంచముబెట్టి,/ పొత్తుగుడిపి కులము పొలయజేసి/ తలను చెయ్యిబెట్టి తగనమ్మ చెప్పరా' అంటూ-భూమ్మీద వున్నవారందరికీ ఒకే కంచంలో పెట్టి, కులాన్ని సర్వనాశనం జేయమని ప్రబోధించి, అసమానతలు తొలగిపోయి, సరికొత్త సమాజం ఆవిష్కృతమౌతుంది. శ్రీశ్రీ ఆకాంక్షించినట్లుగా 'ఈ స్వప్నం నిజమౌతుంది/ ఈ స్వర్గం ఋజువౌతుంది'.

# అంగన్‌వాడీ ఉద్యోగుల అమానుషకాండ

**మార్చి 4 పల్లె వెలుగు న్యూస్**

అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉండగా హామీలు గుప్పించిన టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించి, ప్రజాతంత్ర ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం పాశవికం. పోలీసుల బీభత్సానికి సంఘం నాయకులు బేబీ రాణి చేయి విరగ్గా పలువురు గాయాల పాలయ్యారు. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవడం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకుపైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం, కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా అనుమతించకుండా మగ పోలీసులు వ్యవహరించిన తీరు మానవ హక్కుల ఉల్లంఘనే. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు చెప్పింది. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది. నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు నేడు బీభత్సానికి పాల్పడటం.. ఏరు దాటే వరకూ ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్నడ అన్న చందంగా ఉంది. 2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. మన రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు అంగన్‌వాడీలు పూనుకున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా మహిళలు తరలివచ్చి తమ గళం వినిపించారు. దోమలు కుడుతున్నా, మురుగు కంపు కొడుతున్నా, నడిరోడ్డుపై ధర్నా శిబిరంలోనే నిద్రించిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదు. తెల్లవారుజామున కరెంట్ కట్ చేయడం, మధ్యలో తెరలు వేసి మరీ.. మహిళలన్న విచక్షణ కూడా లేకుండా దుర్మార్గంగా వ్యవహరించడం, మగ పోలీసులతో నిర్బంధానికి పాల్పడటం, తెల్లవారుజాము నుంచి 10 గంటల వరకూ వాహనాల్లోనే తిప్పడం అత్యంత అమానుషం. పోలీసుల తీరుపై మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్ చర్య తీసుకోవాలి. ఆరో సంవత్సరం వరకూ పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం, చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అంగన్‌వాడీలపై విరుచుకుపడటం ప్రభుత్వానికి తగదు. గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం గుర్తెరగాలి. ఎంతటి నిర్బంధాన్నయినా ఎదిరించి పోరాడిన చరిత్ర ఉన్న అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలను అణచివేయాలనుకున్నప్పుడల్లా పాలకులు ఘోర ఓటమిని, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. కార్మికులను, కష్టజీవులను అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఎగసిపడతాయన్నది చారిత్రక సత్యం. ప్రతిష్టకు పోకుండా అంగన్‌వాడీ సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి. వారితో చర్చించి, న్యాయమైన వేతనాల పెంపు తదితర డిమాండ్లను నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ కనీస బాధ్యత.నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు నేడు బీభత్సానికి పాల్పడటం.. ఏరు దాటే వరకూ ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్నడ అన్న చందంగా ఉంది. 2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. మన రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా



పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు అంగన్‌వాడీలు పూనుకున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా మహిళలు తరలివచ్చి తమ గళం వినిపించారు. దోమలు కుడుతున్నా, మురుగు కంపు కొడుతున్నా, నడిరోడ్డుపై ధర్నా శిబిరంలోనే నిద్రించిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదు. తెల్లవారుజామున కరెంట్ కట్ చేయడం, మధ్యలో తెరలు వేసి మరీ.. మహిళలన్న విచక్షణ కూడా లేకుండా దుర్మార్గంగా వ్యవహరించడం, మగ పోలీసులతో నిర్బంధానికి పాల్పడటం, తెల్లవారుజాము నుంచి 10 గంటల వరకూ వాహనాల్లోనే తిప్పడం అత్యంత అమానుషం. పోలీసుల తీరుపై మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్ చర్య తీసుకోవాలి. ఆరో సంవత్సరం వరకూ పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం, చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అంగన్‌వాడీలపై విరుచుకుపడటం ప్రభుత్వానికి తగదు. గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం గుర్తెరగాలి. ఎంతటి నిర్బంధాన్నయినా ఎదిరించి పోరాడిన చరిత్ర ఉన్న అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలను అణచివేయాలనుకున్నప్పుడల్లా పాలకులు ఘోర ఓటమిని, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. కార్మికులను, కష్టజీవులను అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఎగసిపడతాయన్నది చారిత్రక సత్యం. ప్రతిష్టకు పోకుండా అంగన్‌వాడీ సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి. వారితో చర్చించి, న్యాయమైన వేతనాల పెంపు తదితర డిమాండ్లను నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ కనీస బాధ్యత.గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం గుర్తెరగాలి.

# మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు





**మహిళల భద్రత పై అవగాహన**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సంధర్భంగా మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కర్నూలు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన మరియు చిత్రలేఖన (డయాగ్రామ్) పోటీలను నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాలతో ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలో "మహిళల భద్రత సమాజం బాధ్యత", " సైబర్ మోసాల నుండి రక్షణ", "స్వీయ రక్షణతో సురక్షిత జీవనం" వంటి అంశాల పై వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు పోలీసు అధికారులు బహుమతులు అందజేస్తారు.

# విధుల్లో అలసత్వం తగదు: కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**విధినిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యత మరవద్దు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
ఉద్యోగులు విధుల్లో అలసత్వం ప్రదర్శించడం అస్సలు సహించబోమని, విధినిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన రామలింగేశ్వర్ నగర్ 115వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేకుండా అడ్మిన్ సెలవు పెట్టడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. సచివాలయంలో హాజరు రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, టీకాల నమోదు పత్రాలు, పింఛన్ల పంపిణీ రికార్డులను పరిశీలించారు. విధుల నిమిత్తం కార్యాలయం బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత వాట్సాప్ గ్రూపులో లొకేషన్‌తో పాటు ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పింఛన్ల పంపిణీ పూర్తయ్యిన వెంటనే మిగిలిన నగదును ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని, వ్యక్తిగత ఖాతాల ద్వారా ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఆదేశించారు. సచివాలయంలో పియూపి పనులు పూర్తి చేయించుకోవాలని, శాశ్వత భవనంలో బాత్రూంలు సహా అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి సేవను నిర్దిష్ట గడువులోగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పరిష్కరించాలని,



కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమినిటీస్ కార్యదర్శి బి.ఉదయ్ కుమార్, డబ్లూపిఓ కె.సుబ్రద, ఎఎన్ఎం షాహా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు ఆత్మరక్షణపై శిక్షణ

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం.**




**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని బీసీ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని ఎస్ కే డి కాలనీలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) మరియు చైల్డ్ అవేర్‌నెస్ (బాలల అవగాహన) క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని రెండవ పట్టణ ఎస్ఐ రామనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో బాలికలు మరియు మహిళలు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మరక్షణ మెళకువలు తెలిసి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం కరాటే మాస్టర్లు కేశవ, తస్లీమ్ మరియు పర్బుదం విద్యార్థినులకు కరాటేలోని మెళకువలను ప్రయోగాత్మకంగా వివరించారు. సుమారు 586 మంది బాలికలు. ఆదోని సబ్ డివిజన్ శక్తి టీమ్ హాజరైన వారు శక్తి టీమ్ సభ్యులు డబ్ల్యూపీసీ రాజేశ్వరి, పీసీ నాగరాజ్, హాస్టల్ వార్డెన్ సరస్వతి. మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని నిర్వాహకులు కేశవ మాస్టర్ వ్యక్తం తెలియ చేశారు.

# కాఠిన్యమే కాంగ్రెస్ సర్కార్ చారిత్రక మూలాలు



వెలుగుమట్ల చారిత్రక మూలాలు, చట్టపరమైన చిక్కు లు, ఆర్థిక సమీకరణలు, సామాజిక ప్రభావాలను వెలుగులోకి తెచ్చింది. ఈ వివాదాన్ని అర్థం చేసుకోవడానికి 1950వ దశకంలోని భూదాన్ ఉద్యమాన్ని పునాదిగా తీసుకోవాలి. ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల గ్రామం, వినోభా నవోదయ కాలనీలో గతనెల 24, 25 తేదీల్లో జరిగిన సామూహిక ఇండ్ల కూల్చివేతలు తెలంగాణ రాష్ట్ర రాజకీయ, సామాజిక ముఖచిత్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. దశాబ్దకాలంగా పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని 'అక్రమ ఆక్రమణ'గా పరిగణిస్తూ ప్రభుత్వం చేపట్టిన ఈ భారీ ఆపరేషన్, అటు పరిపాలనాపరమైన పంతాన్ని, ఇటు మానవీయ కోణంలోని వైఫల్యాలను ఏకకాలంలో బహిర్గతం చేసింది. వెలుగుమట్ల చారిత్రక మూలాలు, చట్టపరమైన చిక్కు లు, ఆర్థిక సమీకరణలు, సామాజిక ప్రభావాలను వెలుగులోకి తెచ్చింది. ఈ వివాదాన్ని అర్థం చేసుకోవడానికి 1950వ దశకంలోని భూదాన్ ఉద్యమాన్ని పునాదిగా తీసుకోవాలి. ఆచార్య వినోబాభావే 1951 లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పోచంపల్లిలో ప్రారంభించిన ఈ ఉద్యమం, స్వచ్ఛందంగా భూస్వాముల నుంచి భూమిని సేకరించి భూమిలేని పేదలకు పంపిణీ చేయడమే లక్ష్యంగా సాగింది. ఎకరాల భూమి విరాళంగా లభించింది.

# భారత -అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై ప్రధాని మోదీ సంతకం చేయొద్దని రాష్ట్ర పతికి విన్నపాలు

**సంతకాలు చేసి రిజిస్టర్ పోస్ట్ ద్వారా రాష్ట్రపతికి పంపిన రైతులు.**






**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మర్చి 4):-**
సంయుక్త కిసాన్ మోర్చాఎపి. కమిటి పిలుపులో భాగంగా, భారత రాష్ట్ర పతి శ్రీ మతి ద్రౌపది ముర్మ గారికి, అనేక విన్నపాలతో, ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు, రైతు సంఘం బనగాన పల్లె రైతు సంఘం నాయకులు బి. బాల శేఖర్ సిఐటియు జిల్లా నాయకులు జవి. సుబ్బయ్యల ఆధ్వర్యంలో బనగాన పల్లె రైతులు సంతాకాలు చేసి రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర పతికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసిమాట్లాడుతూ, భారత – అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ( బిటిఎ ) పై సంతకం చేయడం వల్ల కలిగే విపరీత మైన నష్టాలపై రైతులకు తెలియ జేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వాణిజ్య ఒప్పందంపై మన దేశ ప్రధాని నరేంద్ర మోదీని సంతకం చేయ వద్దని, రాష్ట్ర పతికికి రైతుల సంతాకాలతో కూడిన ప్రతులను పోస్టు చేయడ మైనదని తెలిపారు. భారతదేశ వ్యవసాయం మరియు చిన్న ఉత్పత్తి దారులను నాశనం చేసేదిగా ఉంటుందని అన్నారు. బహుళ జాతి సంస్థల దోపిడీకి వ్యవసాయ రంగాన్ని ద్వారాలు తెరవడం ద్వారా దేశ స్వావలంబన, సార్వ భౌమాధి కారాన్ని ప్రమాదంలోకి నెట్టి నందుకు, కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ ను పదవి నుండి తొలగించాలన్నారు. ఈ కోరికలతో బనగాన పల్లె రైతులు సంతాకాలు చేసిన ప్రతులను, రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర పతికి బుధవారం నాడు పంపడమైనది. ఈ కార్యక్రమంలో కేశవయ్య,, సుబ్బారాయుడు, మద్ధిలేటీ, బషీర్, సూర్య బాబు,, రవికుమార్, హనుమంత నాయక్, ప్రకాష్ రమేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె



**సాలూరు:**
జీతాల పెంపు, ఇతర సమస్యల పరిష్కరించాలని, లేకుంటే సమ్మె బాట తప్పదని ఎపిఎస్ ఆర్‌టిసి అద్దెబస్సు డ్రైవర్ల సంఘం హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఎపిఎస్ ఆర్‌టిసి అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు, అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ నాయకులు కె.రమేష్, సత్యనారాయణ, శ్రీను మాట్లాడుతూ జీతాలు పెంచాలని, పండగ బోనస్ ఇవ్వాలని, ప్రమాదాలు జరుగుతున్నప్పుడు యజమానులు బాధ్యత వహించాలని వర్కర్లపై బాధ్యత పెట్టడం సరికాదని గతనెల 16న స్థానిక డిపో మేనేజర్‌కు, అద్దె బస్సు యజమానుల సంఘానికి వినతిపత్రాన్ని అందించామని అన్నారు. ఫిబ్రవరి 28లోగా సమస్యలు పరిష్కరించకుంటే మార్చి 1న తర్వాత కార్మికులు చేపట్టే ఆందోళనకు అధికారులు, యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపినా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోలేదని తెలిపారు. దీంతో కార్మికులు చేసేది లేక బుధవారం నుంచి సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. అధికారులు, యాజమాన్యాలు వెంటనే కార్మికులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం శ్రీను, మురళి, వెంకట్రావు, తిరుపతి, నవీను జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి :మంత్రి సవిత



**అమరావతి బ్యూరో :**
చేనేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ ధ్యేయమని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో చేనేత స్టాళ్లను ఆమె బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..మహిళా దినోత్సవం సందర్భంగా చేనేత ఉత్పత్తులను 50 శాతం డిస్కౌంట్లపై విక్రయించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ వరకూ ఈ స్టాళ్లను కొనసాగించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామన్నారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, చేనేత బజార్లు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేసిన చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలి



**సీతంపేట :**

గిరిజన చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని గిరిజన సంఘాల నాయకులు కోరారు. బుధవారం స్థానిక ఐటిడిఎ పిఒ పిఒ ఛాంబర్‌లో గిరిజన సంఘాల ప్రతినిధులు నాయకులతో ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన చట్టాలైన 1/70, పీసా వంటి అమలు చేయాలన్నారు. సామాజిక భవనం గిరిజన సంఘాల సమావేశాలకు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఆదివాసి జెఎసి నాయకులు బిడ్డిక శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన భవనానికి స్థలం కేటాయించాలని అనేక సార్లు వినతులు సమర్పించామన్నారు. సోమవారం వారపు సంతలో హోటళ్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎల్‌టిఆర్ కేసులు పరిశీలించాలన్నారు. జెఎసి నాయకులు బిడ్డిక ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కోదుల వీరఘట్టం, దాసు గుమ్మడ, అంబులగండి మీదుగా రహదారిపై మెటల్ వేసి వదిలేశారని, ఆ రహదారి పూర్తి చేయాలని కోరారు. ఎస్‌టియు యూనియన్ నాయకులు పాలక పురుషోత్తం మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో మెగా డిఎస్‌సిలో గిరిజనులకు అన్యాయం జరిగిందన్నారు. ట్రైబల్ వెల్ఫే సంఘం నాయకులు ఎం.రవి మాట్లాడుతూ బోగస్ ఎస్‌టి సర్టిఫికెట్ కేసులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు కళాశాలలుగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నెట్వర్క్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, తాగునీరు పరిష్కరించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా సంఘం నాయకులు పలు సమస్యలపై ప్రస్తావించారు. ఆహ్వానం అందలేదుగిరిజన సంఘం ప్రతినిధులతో పిఒ సమావేశానికి తమకు ఎటువంటి ఆహ్వానం అందలేదని గిరిజన సంఘం నాయకులు ఎ.మన్మథరావు, కె.సుబ్బారావు, బి.సూర్యారావు కె.కాంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అనుచితమైన చర్య అని అన్నారు. సమావేశం పెడితే కొద్దిరోజులు ముందే సమాచారమివ్వాలన్నారు.

# కల్తీపాల ఘటనలో తొమ్మిదికి చేరిన మృతుల సంఖ్య

**చికిత్స పొందుతూ రఘుపతి సూర్యకుమారి మృతి**



**రాజమహేంద్రవరం సిటీ :**

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సంచలనం కలిగించిన కల్తీపాల ఘటనలో బుధవారం మరొకరు మరణించారు. దీంతో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది. గత నెల 17న తీవ్ర అనారోగ్యం, యూరిన్ బంద్ కావడంతో లాలాచెరువు, చోడేశ్వరనగర్‌కు చెందిన రఘుపతి సూర్యకుమారి (61) స్థానిక కిమ్స్ హాస్పటల్‌లో వెంటిలేటర్‌పై డయాలసిస్ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ ప్రాంతంలోనే మంగళవారం మృతి చెందిన గంటా సూర్యారావుకు సూర్యకుమారి మేనకోడలు. ఒకే ఇంటిలో ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరౌతున్నారు. ఇదే కుటుంబంలో మరో ఇద్దరు గోనాబత్తుల వెంకటేశ్వరరావు, గోనాబత్తుల వెంకట లక్ష్మి కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారిలో వెంకట లక్ష్మి పరిస్థితి విషమంగా ఉన్నట్టు బంధువులు ఆందోళన చెందుతున్నారు. సూర్యకుమారి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు. ప్రస్తుతం మొత్తం 12 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో పదిమంది ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది, వీరిని వెంటిలేటర్‌పై ఉంచి డయాలసిస్ చేస్తున్నట్టు వైద్యాధికారులు తెలిపారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలూ కొనసాగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి కె వెంకటేశ్వరరావు తెలిపారు. రోగులకు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో తగిన చికిత్స అందిస్తున్నామన్నారు. మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలూ కొనసాగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి కె వెంకటేశ్వరరావు తెలిపారు. ఇదే కుటుంబంలో మరో ఇద్దరు గోనాబత్తుల వెంకటేశ్వరరావు, గోనాబత్తుల వెంకట లక్ష్మి కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు.

# ఏకాగ్రత, పట్టుదలతో ముందుకు సాగండి







**విద్యార్థినుల భద్రత, ఆత్మరక్షణపై అవగాహన**

**ఆత్మవిశ్వాసమే విజయానికి తొలి అడుగు :కర్నూలు**

**అదనపు ఎస్పీ అడ్మిన్  హుస్సేన్ పీరా**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అంతర్జాతీయ  మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా కర్నూలు ఎస్పీ  విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు పట్టణం , కప్పల్ నగర్ లోని చైతన్య స్కూల్  విద్యార్థినులకు భద్రత, ఆత్మరక్షణ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం  నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా  విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఆత్మవిశ్వాసం అత్యంత ముఖ్యమన్నారు. కాన్ఫిడెన్స్ లెవెల్ పెంచుకోవాలంటే నిరంతర సాధన అవసరమని, ఏకాగ్రతతో కృషి చేస్తే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చన్నారు. మనసును దృఢంగా ఉంచుకుని, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమపై నమ్మకం పెంచుకుంటూ ప్రతిరోజూ సాధన చేస్తే ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఆత్మరక్షణ విద్య ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా నేర్చుకోవాలని  కరాటే మాస్టర్లు సూచించారు. ఒంటరిగా ఉన్నప్పుడు లేదా ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు ఆత్మరక్షణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించిఆత్మరక్షణ నిమిత్తం పాటించాల్సిన ముఖ్యమైన టెక్నిక్స్ విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ  జె. బాబు ప్రసాద్, కర్నూలు మహిళా పియస్ సిఐ రామయ్యానాయుడు, కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు, టూ టౌన్ ఎస్సై శివాంజల్,   చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల, చైతన్య స్కూల్ ఎఓ పరమేశ్వర్ రెడ్డి, కరాటే మాస్టర్స్  శ్రీనివాసులు, ఫాతిమా,  చైతన్య స్కూల్  ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డ్ నిబంధనలు 2026 కొత్త నిబంధనలు

**ఆదోని (పల్లె వెలుగు):**

కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పి ఎం జి కే ఏ వై) కింద ఉచిత రేషన్ సౌకర్యాన్ని కొనసాగిస్తూనే, లబ్ధిదారుల గుర్తింపు కోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. 100 శాతం డిజిటలైజేషన్ దేశవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డులన్నీ 100 శాతం డిజిటలైజ్ చేయబడ్డాయి. వీటిలో 99% పైగా కార్డులు ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానమయ్యాయి. ఈ కేవైసీ తప్పనిసరి రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడూ తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేయాలి. ఇలా చేయని పక్షంలో, ఆ సభ్యుని పేరును కార్డు నుండి తొలగించే



అవకాశం ఉంది.వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ (ఓ ఎన్ ఓ ఆర్ సి) వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా రేషన్ పొందేలా ఈ సదుపాయాన్ని మరింత బలోపేతం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు 200 కోట్లకు పైగా పోర్టబిలిటీ లావాదేవీలు నమోదయ్యాయి. స్మార్ట్ రేషన్ కార్డులు ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పాత కార్డుల స్థానంలో ఉచితంగా కొత్త 'స్మార్ట్ రేషన్ కార్డుల'ను పంపిణీ చేసే ప్రక్రియ కూడా వేగవంతమైంది. ఈ కేవైసీసులభతరం ఎలా చేసుకోవాలి ఈ కే వైసీ ప్రక్రియలో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెరిఫికేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

# న్యాయస్థానాలను ప్రశ్నించకూడదా

**(పల్లె వెలుగు):**

'సుప్రీంకోర్టు సంస్థాగత ఆధిపత్యాన్ని దిగజార్చేందుకు, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలను అడ్డుకోకపోతే, ప్రజల దృష్టిలో న్యాయవ్యవస్థ పవిత్రత క్షీణిస్తుంది. యువత లేత మనసులపై ప్రభావం చూపుతుంది.. మాపై తుపాకి కాల్చారు.. న్యాయవ్యవస్థ నెత్తురోడుతోంది.' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురించిన 8వ తరగతి పుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతి గురించి వివరించినందుకు ఆయన ఏకంగా ఆ పుస్తకాన్నే నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. కనీసం డిజిటల్ రూపేణా కూడా ఈ పుస్తకం కనపడరాదని ఆయన ఆజ్ఞాపించారు. ఈ నిషేధాజ్ఞల తర్వాత కొన్ని లక్షల పుస్తకాలను ఎన్‌సీఈఆర్‌టీ ఉపసంహరించుకుంది. ఈ పాఠ్యపుస్తకం జిరాక్స్ కాపీలను అమ్ముతున్నందుకు ఒక పుస్తకాల షాపు యజమానిని పోలీసులు అరెస్టు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి.న్యాయవ్యవస్థను అప్రతిష్టపాలు చేసేందుకు ఈ భూమి మీద ఏ ఒక్కరినీ నేను అంగీకరించే ప్రసక్తి లేదు' అని సీజేఐ అన్నారు. ఆ పాఠ్యపుస్తకంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇజ్రాయెల్‌లో ఉన్నారు. న్యాయవ్యవస్థ మనసు గాయపరిచినందుకు మోదీ కూడా బాధపడ్డారు. అసలు ఇవన్నీ ఎవరు చూస్తున్నారు.. అని మోదీ అన్నట్లు అధికార వర్గాలే మీడియాకు వెల్లడించాయి. దేశానికి తిరిగి వచ్చిన తర్వాత కేబినెట్ సమావేశంలో కూడా మోదీ ఈ విషయం ప్రస్తావించారు. 'మన న్యాయవ్యవస్థలో అవినీతి ఉన్నదని మనమే 8వ తరగతి పిల్లలకు ఎలా చెబుతాం' అని మోదీ అన్నట్లు వార్తలు వచ్చాయి. విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా న్యాయవ్యవస్థలో అవినీతి గురించి వివాదాస్పద అధ్యాయాన్ని 8వ తరగతి పాఠ్యపుస్తకంలో చేర్చినందుకు విచారం వ్యక్తం చేశారు. 'న్యాయవ్యవస్థ అంటే మాకెంతో గౌరవం ఉన్నది. ఉద్దేశపూర్వకంగా న్యాయవ్యవస్థను అవమానించాలని మేము అనుకోలేదు' అని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ చైర్మన్ ప్రొఫెసర్ దినేష్ ప్రసాద్ సక్లానీకి సుప్రీంకోర్టు నోటీసులు పంపింది. భారత ప్రధాన న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేసినట్లు ఈ మొత్తం ఉదంతం వెనుక న్యాయవ్యవస్థను అప్రతిష్ఠపాలు చేసే కుట్ర ఉన్నదా? ఒక పద్ధతి ప్రకారం న్యాయవ్యవస్థ పట్ల ప్రజల గౌరవం తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా? నిజానికి మోదీ ప్రభుత్వమే ఈ కుట్ర పన్నిందన్న అభిప్రాయం కలిగించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. 'ఒక దశాబ్ద కాలంగా పాఠ్యపుస్తకాల్లో తమ సైద్ధాంతిక వైరస్‌ను వ్యాప్తి చేసేందుకు బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తోంది. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి వివరించడం అనేది యాదృచ్ఛికంగా జరగలేదు. కాని ఒక పద్ధతి ప్రకారం విద్యార్థుల మనసులను చెడగొట్టేందుకు ప్రయత్నం జరిగింది' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ అన్నారు. మోదీ స్వయంగా ఈ ప్రక్రియకు మార్గదర్శకత్వం వహించారని, ఆర్‌ఎస్‌ఎస్ దీని వెనుక ఉన్నదని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయని ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టులో ప్రతిపక్షాల కేసులను వాదించే న్యాయవాదులు కపిల్ సిబాల్, అభిషేక్ సింఘ్వీ ఈ విషయాన్ని జస్టిస్ సూర్యకాంత్ మరింత తీవ్రంగా పట్టించుకునేలా తమ వాదనలు వినిపించారు. ఏదో పెద్ద కుట్ర జరిగిందనే అభిప్రాయం కల్పించడంలో వారు కృతకృత్యులయ్యారు. 'ఈ దేశంలో అభివృద్ధి వేగంగా జరిగేందుకు న్యాయవ్యవస్థే ప్రధాన అడ్డంకి..' అని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ గతంలో అన్నమాటలు కూడా ఇదే సమయంలో ప్రస్తావనకు వచ్చాయి.న్యాయ వ్యవస్థ ద్వారానే తమకు అంతిమంగా న్యాయం జరుగుతుందనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నందువల్లే లక్షలాది సంఖ్యలో వారు కోర్టు తలుపుతడుతున్నారు. కోర్టులు తమకు న్యాయం చేస్తాయన్న అభిప్రాయం లేకపోతే, వారు కోర్టులకు వెళ్లకుండా ఆటవిక న్యాయానికి పాల్పడే అవకాశం ఉన్నది. 'ఈ దేశంలో ప్రజలకు న్యాయం లభించదు అన్న అభిప్రాయం విద్యార్థులకు కలిగించలేం..' అన్న జస్టిస్



సూర్యకాంత్ అభిప్రాయం సరైనది కాదని అనలేము. మురికివాడల్లో నివసించే పేదలను కూడా దురాక్రమణదారుల్లా ఒక తీర్పులో చెప్పారని ఆ పాఠ్యపుస్తకంలో ప్రస్తావించారు. అలా ప్రస్తావించడం ద్వారా మొత్తం న్యాయవ్యవస్థ పేదలకు వ్యతిరేకమని చిత్రించేందుకు ప్రయత్నించడం సరైనది కాదు. 'అన్యాయం ఎక్కడ జరిగినా అంతటా న్యాయానికి ముప్పు వాటిల్లినట్లే' అన్న మార్టిన్ లూథర్ కింగ్ వ్యాఖ్యలను ఉటంకించిన సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ జితేందర్‌సింగ్ ఇటీవల ఢిల్లీ మద్యం కేసుపై ఇచ్చిన తీర్పులో అధికార పార్టీ ప్రత్యర్థులను కేసుల్లో ఇరికించేందుకు సీబీఐ ఎలా వాస్తవాలను తనకు అనుగుణంగా మార్చుకుంటుందో దాదాపు 600 పేజీల తీర్పులో వివరించారు. 'ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తీసుకున్న విధాన నిర్ణయాలను కూడా నేరాలుగా భావిస్తే ఇక ఏ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోగలదు?' అని ఆయన ప్రశ్నించారు. కేసులో అప్రూవర్లు, నేరంలో పాలుపంచుకున్న సాక్షుల మాటలనే విశ్వసించి నెలల తరబడి నిందితులను జైళ్లో బంధించడంలోని అన్యాయాన్ని ఆయన ఎత్తిచూపారు. జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ రెండూ ప్రభుత్వ దయతో రాలేదని, అవి రాజ్యాంగం ద్వారా వచ్చాయని, రాజ్యాంగానికీ, చట్టాలకూ మధ్య సమతుల్యత పాటించకపోతే నేర న్యాయ విచారణ వ్యవస్థపైనే ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని ఆయన అన్నారు. ఢిల్లీ మద్యం కేసుల్లో అనేక సందర్భాల్లో స్టేకు నిరాకరించిన రాజ్యాంగ ధర్మాసనాలు కూడా ఈ స్థాయిల్లో క్రింది కోర్టు మాదిరి ఆలోచించలేకపోవడం గమనార్హం. ఈ తీర్పును పై కోర్టుల్లో ఎంత సవాలు చేసినా ఆ తీర్పు లేవనెత్తిన ప్రశ్నల ప్రాధాన్యత తగ్గే అవకాశాలు లేవు.

# ఈ దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసిన త్యాగధనులు

పల్లె వెలుగు మార్చి 4

మన ముందు తరాల వారిని, వారి జీవన శైలిని గమనిస్తే, మనకు చాలా విషయాలు అర్థమవుతాయి. ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలోకి మన ప్రయాణం ఎలా సాగుతూ వచ్చిందో తెలుస్తుంది! మన ముందు తరాలలో కొంతమంది, ఏ వృత్తిలో రాణించినా, వ్యక్తులుగా అద్వితీయంగా నిలబడ్డారు. శాస్త్ర వైజ్ఞానిక రంగంలోని కొంతమంది భారతీయుల జీవితాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే-వారు గొప్ప వ్యక్తులుగా, కళాకారులుగా, వైజ్ఞానికులుగా ఎలా నిలబడ్డారన్నది తెలిసిపోతుంది. వ్యక్తిత్వ వికాస దిశలో వారి పరిణతి అవగతం అవుతుంది. ఎక్కడా ఏ అవకాశమూ లేని రోజుల్లో-బీదరికంలో కొట్టుమిట్టాడుతూ కూడా ఏ చిన్న అవసరానికైనా వారు ఎంతగానో సంఘర్షించాల్సి వచ్చింది. వారి వైజ్ఞానిక పరిశోధనల గురించి తెలుసుకుంటూనే, వాళ్ళు వ్యక్తులుగా ఎలా మహోన్నతులయ్యారు? అనేది మనం గ్రహించాలి. మనం మన ముందు తరం వారికి తెలియజేస్తూ ఉండాలి! సాధారణ శకానికి పూర్వ ఆరవ శతాబ్దం (బిసిఇ)లో సుశ్రుతుడు ముందు చూపుతో శస్త్రచికిత్స పరికరాలు తయారు చేయకపోతే, ఆ తరువాత, ఆరు వందల ఏళ్ళకు చరకుడు ఆయుర్వేద గ్రంథాన్ని పరిష్కరించకపోతే, గణిత శాస్త్రంలో వర్గం, వర్గమూలం, ఘనం, ఘన మూలం, త్రిభుజ వైశాల్యం మొదలైనవన్నీ ఆర్యభట్ట ప్రస్తావించకపోతే -మనం ఈ రోజు ఇలా ఉండేవాళ్ళం కాదు. కంప్యూటర్లు, కాలిక్యులేటర్లు లేని కాలంలో, ఆర్యభట్ట అంతటి విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా గ్రంథస్థం చేయగలిగాడన్నది ఎంతో విస్మయం కలిగించే విషయం. రాహుకేతువులు సూర్యచంద్రులను మింగివేయడం వల్ల గ్రహణాలు సంభవిస్తున్నాయని అందరికందరూ భావిస్తున్న రోజుల్లో-సూర్యగ్రహణం చంద్రుడి వలన, చంద్రగ్రహణం భూమి నీడ వలన సంభవిస్తున్నాయని ఆర్యభట్ట చెప్పాడు. పదిహేను వందల ఏళ్ళకు పూర్వమే ఆయన ఈ జ్ఞానాన్ని అందించినా, ప్రజలు నేటికీ గ్రహణాలకు భయపడుతున్నారు- అజ్ఞానులైన జ్యోతిష పండితుల-స్వార్థపరులైన మనువాదుల-బ్రాహ్మనిజపు వికృత క్రీడల్లో-ఇది ఒకటి అయ్యింది! పదవుల కోసం పాకులాడే యూనివర్సిటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, రాజకీయ నాయకులు ప్రఫుల్ల చంద్ర రే (1861–1944) జీవితం నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. మహాత్మా గాంధీ అంతటివాడు అతణ్ణి వెతుక్కుని వెళ్ళి నమస్కరించాడు. అతనికి వచ్చే ఎనిమిది వందల జీతంలో కేవలం నలభై రూపాయలు స్వంత ఖర్చులకు ఉంచుకుని, మిగిలినదంతా ప్రజల కోసం ఖర్చు చేసినవాడు పి.సి.రే. ఆ నాటి పరిస్థితులను గమనించి 'సైన్స్ కెన్ వెయిట్. బట్ స్వరాజ్ కెనాట్-అనే నినాదంతో స్వాతంత్రోద్యమంలోకి దూకిన శాస్త్రవేత్త ఆయన! "భారతరత్న ఇచ్చారు కదా అని ఎప్పుడూ మీ ప్రభుత్వాన్ని పొగడుతూ ఉంటానని అనుకోవద్దు. వాస్తవాలు కచ్చితంగా బయటపెడుతూ ఉంటాను."- అని నెహ్రూ అంతటి వాడితో నిక్కచ్చిగా వ్యవహారం నడిపినవాడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861–1962). ఆర్భాటాలకూ, ప్రచారాలకూ విలువ ఇవ్వకుండా సామాన్యుల్లో సామాన్యుడిగా బతికిన దేవేంద్ర మోహన్ బోస్ (1885–1975)కు ఒక దశలో నోబెల్ పురస్కార గ్రహీత పావెల్ వినమ్రంగా ఎందుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడూ?



పోర్ట్ ట్రస్ట్‌లో గుమస్తాగా పనిచేసే శ్రీనివాస రామానుజన్ (1887–1920) గణితశాస్త్ర సూత్రీకరణలు ఎలా చేయగలిగాడు? విదేశాలలో చదవకుండానే, ప్రపంచంలోని పెద్ద పెద్ద ప్రయోగశాలలు సందర్శించాకుండానే, తనకు తానుగా కాకలుతీరిన శాస్త్రవేత్తగా తయారై, నోబెల్ సాధించగలగడం సి.వి.రామన్ (1888–1970)కు ఎలా సాధ్యమైంది? వంటి విషయాలు తెలుసుకుంటే ఆనాటి మహనీయుల వ్యక్తిత్వాలు స్పష్టంగా అర్థమవుతాయి. రికార్డుల కోసం వెర్రి మొర్రి పనులు చేస్తున్న నేటి యువతరం, రామన్ జీవితం లోని రికార్డులను ఛాలెంజ్ చేయగలరేమో తేల్చుకోవాలి! ఆయన ఆర్థిక శాఖలో ఉద్యోగం చేస్తూ భౌతిక శాస్త్రంలో నోబెల్ స్థాయి పరిశోధనలు చేశారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే, చాలా వాటిని వదులుకోక తప్పదు-అన్నది ఆయన జీవితం చెప్తుంది. కరువులు ఎందుకొస్తాయీ? తుపానులు ఎందుకొస్తాయి? దారిద్ర్యానికి అంతం ఎక్కడా? అని బాల్యంలోనే ఆలోచించిన మేఘనాథ్ సాహా, ఆ తరువాత కాలంలో దేశ వైజ్ఞానిక ప్రగతికి దోహదపడే ప్రణాళికల్ని తయారుచేయగలిగాడు. 1893–1956 మధ్యకాలంలో జీవించిన సాహా, ప్రాచీన తాళపత్ర గ్రంథాల అధ్యయనం కూడా కొనసాగించారు. శాస్త్రవేత్తలు కనుగొన్న వైజ్ఞానిక అంశాలు విద్యాలయాల్లో బోధిస్తారుగానీ, వారి వ్యక్తిత్వం, వారి త్యాగాలు, వారు చేసిన దేశ సేవ గురించి పాఠాలలో చెప్పరు. అసలైతే అవి కూడా చెప్పడం అవసరం. భావితరాల్ని మానవవాదులుగా మార్చాలంటే అలాంటి విషయాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలి. ఎవరైనా సరే, వ్యక్తులుగా ఎదిగినప్పుడే మానవాళికి ఉపయోగపడే అద్భుతాల్ని సాధిస్తారు. వారు శాస్త్రవేత్తలయినా, కవులైనా, గాయకులైనా, తత్వవేత్తలైనా, చిత్రకారులైనా ఎవరైనా సరే-ఒక స్థాయిని అందుకోవడం కష్టం! అందుకున్నాక సైన్సు, కళలు, సామాజిక, ఆర్థిక అంశాల మధ్య అడ్డుగోడలు తొలగిపోయి-అన్నీ ఒకే పరిధిలో కనిపించడం విశేషం! అన్ని స్థాయిల్లోని విద్యాలయాల్లో, కార్యాలయాల్లో, పౌర సమాజాల్లో ఈ కింది రోజుల్ని ఘనంగా నిర్వహిస్తూ ఉండాలి. అప్పుడు మనిషి కేంద్రంగా హేతుబద్ధంగా ఆలోచనలు పెరుగుతాయి. నేషనల్ సైన్స్ డే (28 ఫిబ్రవరి), హ్యూమనిస్ట్ డే (21 జూన్), ప్రపంచ తాత్వికతా దినం (3వ గురువారం నవంబర్ 19), ఎవల్యూషన్ డే (నవంబర్ 24), వైజ్ఞానిక స్పృహ దినోత్సవం (ఆగష్టు 20) వంటి వాటిని ఇతర జాతీయ పండగలతో పాటు జరపనారంభిస్తే-మత పునాదుల మీద అసంబద్ధంగా ఏర్పడి కొనసాగుతున్న అబద్ధాల పండుగలు అంతరిస్తాయి. పౌరుల్లో విశాల దృక్పథం అలవడుతుంది! ప్రభుత్వాలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్న విద్వేష భావనని తిప్పికొడతారు. మానవ జాతి అంతా

ఒకటేనన్నది గ్రహిస్తారు! అందరూ విశ్వమానవులవుతారు!!విలువ ఇవ్వకుండా సామాన్యుల్లో సామాన్యుడిగా బతికిన దేవేంద్ర మోహన్ బోస్ (1885–1975)కు ఒక దశలో నోబెల్ పురస్కార గ్రహీత పావెల్ వినమ్రంగా ఎందుకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడూ? పోర్ట్ ట్రస్ట్‌లో గుమస్తాగా పనిచేసే శ్రీనివాస రామానుజన్ (1887–1920) గణితశాస్త్ర సూత్రీకరణలు ఎలా చేయగలిగాడు? విదేశాలలో చదవకుండానే, ప్రపంచంలోని పెద్ద పెద్ద ప్రయోగశాలలు సందర్శించాకుండానే, తనకు తానుగా కాకలుతీరిన శాస్త్రవేత్తగా తయారై, నోబెల్ సాధించగలగడం సి.వి.రామన్ (1888–1970)కు ఎలా సాధ్యమైంది? వంటి విషయాలు తెలుసుకుంటే ఆనాటి మహనీయుల వ్యక్తిత్వాలు స్పష్టంగా అర్థమవుతాయి. రికార్డుల కోసం వెర్రి మొర్రి పనులు చేస్తున్న నేటి యువతరం, రామన్ జీవితం లోని రికార్డులను ఛాలెంజ్ చేయగలరేమో తేల్చుకోవాలి! ఆయన ఆర్థిక శాఖలో ఉద్యోగం చేస్తూ భౌతిక శాస్త్రంలో నోబెల్ స్థాయి పరిశోధనలు చేశారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే, చాలా వాటిని వదులుకోక తప్పదు-అన్నది ఆయన జీవితం చెప్తుంది. కరువులు ఎందుకొస్తాయీ? తుపానులు ఎందుకొస్తాయి? దారిద్ర్యానికి అంతం ఎక్కడా? అని బాల్యంలోనే ఆలోచించిన మేఘనాథ్ సాహా, ఆ తరువాత కాలంలో దేశ వైజ్ఞానిక ప్రగతికి దోహదపడే ప్రణాళికల్ని తయారుచేయగలిగాడు. 1893–1956 మధ్యకాలంలో జీవించిన సాహా, ప్రాచీన తాళపత్ర గ్రంథాల అధ్యయనం కూడా కొనసాగించారు. శాస్త్రవేత్తలు కనుగొన్న వైజ్ఞానిక అంశాలు విద్యాలయాల్లో బోధిస్తారుగానీ, వారి వ్యక్తిత్వం, వారి త్యాగాలు, వారు చేసిన దేశ సేవ గురించి పాఠాలలో చెప్పరు. అసలైతే అవి కూడా చెప్పడం అవసరం. భావితరాల్ని మానవవాదులుగా మార్చాలంటే అలాంటి విషయాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలి. ఎవరైనా సరే, వ్యక్తులుగా ఎదిగినప్పుడే మానవాళికి ఉపయోగపడే అద్భుతాల్ని సాధిస్తారు. వారు శాస్త్రవేత్తలయినా, కవులైనా, గాయకులైనా, తత్వవేత్తలైనా, చిత్రకారులైనా ఎవరైనా సరే-ఒక స్థాయిని అందుకోవడం కష్టం! అందుకున్నాక సైన్సు, కళలు, సామాజిక, ఆర్థిక అంశాల మధ్య అడ్డుగోడలు తొలగిపోయి-అన్నీ ఒకే పరిధిలో కనిపించడం విశేషం! అన్ని స్థాయిల్లోని విద్యాలయాల్లో, కార్యాలయాల్లో, పౌర సమాజాల్లో ఈ కింది రోజుల్ని ఘనంగా నిర్వహిస్తూ ఉండాలి. అప్పుడు మనిషి కేంద్రంగా హేతుబద్ధంగా ఆలోచనలు పెరుగుతాయి. నేషనల్ సైన్స్ డే (28 ఫిబ్రవరి), హ్యూమనిస్ట్ డే (21 జూన్), ప్రపంచ తాత్వికతా దినం (3వ గురువారం నవంబర్ 19), ఎవల్యూషన్ డే (నవంబర్ 24), వైజ్ఞానిక స్పృహ దినోత్సవం (ఆగష్టు 20) వంటి వాటిని ఇతర జాతీయ పండగలతో పాటు జరపనారంభిస్తే-మత పునాదుల మీద అసంబద్ధంగా ఏర్పడి కొనసాగుతున్న అబద్ధాల పండుగలు అంతరిస్తాయి. పౌరుల్లో విశాల దృక్పథం అలవడుతుంది! ప్రభుత్వాలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్న విద్వేష భావనని తిప్పికొడతారు. మానవ జాతి అంతా
ఒకటేనన్నది గ్రహిస్తారు! అందరూ విశ్వమానవులవుతారు. అజ్ఞానులైన జ్యోతిష పండితుల-స్వార్థపరులైన మనువాదుల-బ్రాహ్మనిజపు వికృత క్రీడల్లో-ఇది ఒకటి అయ్యింది!

# నాయకుడంటే పదవిని అడ్డుపెట్టుకుని పది రాళ్లు వెనుకేసుకునేవాడు కాదు



పల్లె వెలుగు మార్చి 4

నను నమ్మిన ప్రజల కోసం ఎంతకైనా వెనుకాడకుండా, వెన్ను చూపకుండా.. 'మీకు నేనున్నాను, మేమందరం ఉన్నాము.మీ కష్టాలు మావి' అంటూ.. బాధితుల్లో భరోసా నింపేవాడు నాయకుడవుతాడు. అలాంటివారే ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు. నాయకుడంటే పదవిని అడ్డుపెట్టుకుని పది రాళ్లు వెనుకేసుకునేవాడు కాదుడ తనను నమ్మిన ప్రజల కోసం ఎంతకైనా వెనుకాడకుండా, వెన్ను చూపకుండా..'మీకు నేనున్నాను, మేమందరం ఉన్నాము మీ కష్టాలు మావి..' అంటూడ బాధితుల్లో భరోసా నింపేవాడు నాయకుడవుతాడు. అలాంటివారే ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారు. ఇందిరమ్మ పాలన తెస్తామంటూ గొప్పలు చెప్పుకొనే ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లా నడి మధ్యన, కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే సర్కార్ బుల్డోజర్లు నిరుపేదల గుడిసెలను కూల్చాయి. బడుగు జీవుల బతుకులను ఛిద్రం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతిని ఎండగట్టేందుకు ఖమ్మంలోని బాధితుల వద్దకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన యావత్తు తెలంగాణ సమాజాన్ని కదిలించిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో గుడిసెలు కూలిపోయి, తినడానికి తిండిలేక, నిత్యావసర వస్తువులు లేక, సొంత రాష్ట్రంలో పరాయి వాళ్లుగా, దొంగలుగా, దోపిడీ దారులుగా, సంఘ విద్రోహులుగా, ప్రభుత్వ భూముల కబ్జా కోరులుగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుండెల్లో గునపం దించేలా యువనేత కేటీఆర్ చేసిన పర్యటన సాగింది. ఈ పర్యటనకు బాధితులే కాదు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతోపాటు యువనేతతో కలిసి అడుగులో అడుగేసి బాధితుల పక్షాన నిలబడ్డారు. బాధితుల ఇండ్లన్నీ కూలిపోయి, బుల్డోజర్ల దెబ్బకు యుద్ధభూమిలా మారిన ప్రాంతానికి వెళ్లిన కేటీఆర్‌ను చూసి బాధితులంతా ఆత్మీయంగా కౌగిలించుకుని, కన్నీటి పర్యంతమవుతూ తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఖమ్మం భూదాన్ భూముల్లో ఇండ్లు కోల్పోయిన బాధితుల కష్టాలు కండ్లారా చూసిన తర్వాత వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రూపండ మీకు మేమున్నాము.. మీరు ఎక్కడైతే ఇండ్లు కోల్పోయారో అక్కడే ఇండ్లు నిర్మించుకుని గృహప్రవేశాలు చేసేలా మీకు అండగా ఉంటాం.. అవసరమైతే న్యాయస్థానంలో న్యాయపోరాటానికి మీకు తోడుగా ఉంటాం.. అంతేకాదు.. కోర్టు ఖర్చులన్నీ మేమే భరిస్తాం.. మీరు మాత్రం ఇక్కడున్న ముగ్గురు మంత్రుల దొంగ మాటలు, మాయ మాటలు నమ్మొద్దు.. చివరి వరకు మీతో మేముంటాం..' అని వందల మంది కరతాళ ధ్వనుల నడుమ కేటీఆర్ ఇచ్చిన భరోసా బాధితుల కన్నీటి చుక్కలను తుడిచేసిందిడ వేలగొంతుల భరోసానుకల్పించింది. కర్కశ కాంగ్రెస్ సర్కార్ మూడు రోజులుగా పేదల ఇండ్లు కూల్చివేయడంతో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడిన నిరుపేదల గొంతులు కదిలాయి. వారి స్వరం రెట్టింపు అయింది. 'అన్నా మాకు ఇలాంటి భరోసా ఇంతవరకూ ఎవరూ ఇవ్వలేదన్నాడ' అంటూ కేటీఆర్‌ను ఆలింగనం చేసుకుని ఆయనలో వారి భవిష్యత్తును చూసుకున్నారు. పదిహేనేండ్లుగా కూలి పనులు చేసుకుంటూ ఖమ్మంలో కిరాయిలు కట్టలేక.. అయిన కాడికి అప్పులు చేసి ఇండ్లు నిర్మాణం చేసుకున్నారు. కరెంటు, నీళ్ల సౌకర్యం లేకపోయినా.. బతుకు జీవుడా అంటూ పిల్లలను పోషించుకుంటూ వెళ్లదీస్తున్నారు. అలాంటి నిరుపేదల జీవితాలపై బుల్డోజర్లు దింపిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నటికీ చెరిగిపోని తప్పును చేసింది. సరిగ్గా ఐదు రోజుల కిందట అక్కడ నివాసం ఉంటున్న పేదలకు ఇంకా తెల్లవారక ముందే ఆ కాలనీలో కుటుంబాలన్నీ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఉన్నట్టుండి రాకాసి యంత్రాల్లాంటి బుల్డోజర్ల శబ్దం.. వందలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్లతో ఆ ప్రాంతం దద్దరిల్లిందది. ఇండ్లలోని వాళ్లంతా ఉలిక్కిపడి లేచారు. ఒక్కసారిగా బయటకు పరుగెత్తి ఏం జరుగుతున్నదో తెలియక అయోమయానికి గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సూచన మేరకు ఆ బుల్డోజర్లు క్షణాల్లోనే పేదల ఇండ్లన్నీ కూల్చివేసి వారి బతుకులు రోడ్డున పడేశాయి. 12 ఏండ్లుగా భూదాన్ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేదల నివాసాలను గంటల వ్యవధిలోనే నేలమట్టం చేశాయి. సుమారు 700 ఇండ్లను కూల్చడంతో నీడ కోల్పోయిన బాధిత ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. నిరుపేదలు గుండెలు బాదుకుంటూ కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నా.. వారి ఆర్తనాదాలు చెవికెక్కని అధికారులు కూల్చివేతలను ఆపకుండా దమనకాండను కొనసాగించారు. ఆ రాకాసి యంత్రాల భీకర శబ్దాల నడుమ పూట గడవని పేదల గుండెలోతుల్లోంచి పెకిలివస్తున్న ఆర్తనాదాలు ఈ రాక్షస ప్రభుత్వానికి అరణ్య ఘోషగా మారాయి. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ పేదల వద్దకు వచ్చిన కేటీఆర్ నిజంగా బాధితుల్లోనే కాదు, అక్కడున్న వేలాది మంది మనసులు గెలుచుకున్నారు. అప్పటి వరకూ కనీసం తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో, ఎలా చెప్పుకోవాలో తెలియక వారి వద్దకు కనీసం వారి బంధువులను సైతం వెళ్లనీయకుండా దుర్మార్గంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వానికి కేటీఆర్ పర్యటన చెంపపెట్టులా మారింది. ఖమ్మం భూదాన భూముల బాధితుల గురించి మాట్లాడటానికి కూడా ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ఇష్టపడలేదు. కానీ కేటీఆర్ పర్యటిస్తుండగానే హుటాహుటిన హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. ఖమ్మంలో బాధితులను, బాధితులకు భరోసాగా నిలుస్తున్న వాళ్లను హేళన చేస్తూ మాట్లాడారు. కనీస మానవత్వం లేకుండా బాధితులనే కించపరిచారు. మీడియా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. ఖమ్మంలో గుడిసెలు కోల్పోయిన బాధితుల ఆక్రందనను, ప్రభుత్వ దమననీతిని బయటి ప్రపంచానికి తెలిసేలా చేసిన కేటీఆర్ పర్యటనలో ఆయన వేసిన ప్రతి అడుగూ కొన్ని వేల అడుగులను కలుపుకుంటూ ముందుకు కదిలింది. నాయకుడంటే ఇలా ఉండాలని అనిపించింది. బాధితుల ముఖాల్లో ఒక నమ్మకాన్ని నింపింది.

# కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారు

## :బడుగులు లింగ యాదవ్

పల్లె వెలుగు మార్చి 4

సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వరుస దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దాడులు, దౌర్జన్యాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడుతున్నారని అన్నారు. అరాచక శక్తులను ప్రోత్సాహించడం సరికాదు అని వెల్లడించారు రెండేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యం. బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తామంటే సహించేది లేదు అని హెచ్చరించారు. మొన్న 23, నిన్న 9 వ వార్డు ఇలా వరుస దాడులకు పాల్పడటం సరికాదు .స్థానిక మంత్రులు ఆ పార్టీ నాయకులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి అని తెలిపారు. పోలీసులు సరైన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నా.. వారి ఆర్తనాదాలు చెవికెక్కని అధికారులు కూల్చివేతలను ఆపకుండా దమనకాండను కొనసాగించారు. ఆ రాకాసి యంత్రాల భీకర శబ్దాల నడుమ పూట గడవని



పేదల గుండెలోతుల్లోంచి పెకిలివస్తున్న ఆర్తనాదాలు ఈ రాక్షస ప్రభుత్వానికి అరణ్య ఘోషగా మారాయి. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ పేదల వద్దకు వచ్చిన కేటీఆర్ నిజంగా బాధితుల్లోనే కాదు, అక్కడున్న వేలాది మంది మనసులు గెలుచుకున్నారు. అప్పటి వరకూ కనీసం తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో, ఎలా చెప్పుకోవాలో తెలియక వారి వద్దకు కనీసం వారి బంధువులను సైతం వెళ్లనీయకుండా దుర్మార్గంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వానికి కేటీఆర్ పర్యటన చెంపపెట్టులా మారింది. దాడులు ఆపకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఉప్పల ఆనంద్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు గౌడ్, మాజీ కౌన్సిలర్లు తాహేర్ పాషా, భత్తుల జానీ, మాజీ సర్పంచ్ శ్యామ్, అమరవాది శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. అలాంటి నిరుపేదల జీవితాలపై బుల్డోజర్లు దింపిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నటికీ చెరిగిపోని తప్పును చేసింది. సరిగ్గా ఐదు రోజుల కిందట అక్కడ నివాసం ఉంటున్న పేదలకు ఇంకా తెల్లవారక ముందే ఆ కాలనీలో కుటుంబాలన్నీ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఉన్నట్టుండి రాకాసి యంత్రాల్లాంటి బుల్డోజర్ల శబ్దం.. వందలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్లతో ఆ ప్రాంతం దద్దరిల్లిందది. ఇండ్లలోని వాళ్లంతా ఉలిక్కిపడి లేచారు. ఒక్కసారిగా బయటకు పరుగెత్తి ఏం జరుగుతున్నదో తెలియక అయోమయానికి గురయ్యారు. గంటల వ్యవధిలోనే నేలమట్టం చేశాయి.

# 'మత్తు' మాఫియాను పార్టీలు బహిష్కరించాలి



ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ డిమాండ్. మాదక ద్రవ్యాలను అరికడదామని తీర్మానం. రాజకీయ పార్టీల్లో ఉన్న గంజాయి మాఫియాను తమ పార్టీల నుంచి బహిష్కరించాలని మంగళవారం జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. గంజాయి సాగు, రవాణా, వాడకంపై దృష్టి పెట్టి రాజకీయాలకు అతీతంగా అసలైన నేరస్తులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, పునరావాస, డీ-అడిక్షన్ సెంటర్లను పెంచడంతోపాటు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించి ఖర్చు చేయాలని, యువతకు ప్రత్యమ్నాయ ఉపాధి చూపాలని, డ్రగ్స్, గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడేవారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతోన్న డ్రగ్స్, గంజాయి మాఫియాను కట్టడి చేసేందుకు ప్రభుత్వం, పౌరులు కృషి చేయాలని, యువత భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చింది. విజయవాడలోని ఎంబివికెలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుందని, ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై తమ జీవితాలను, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో యువతలో నేర ప్రవృత్తి పెరిగిందని, ఇందులో టీనేజ్ యువతే ఎక్కువగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ సంక్షేమ ఛైర్మన్ బాల కోటయ్య మాట్లాడుతూ.. స్కూల్, కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ ఎక్కడ పడితే అక్కడే విచ్చలవిడిగా చాక్లెట్, బిస్కెట్స్, టాబ్లెట్స్ రూపంలో విక్రయించి తమ లాభాల కోసం యువతను నాశనం చేస్తున్నారన్నారు. ఐద్వా జాతీయ నాయకులు డి రమాదేవి మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం నెల్లూరులో గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పెంచలయ్య అనే యువజన నాయకుడిని అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. మదనపల్లిలో ఏడేళ్ల పాపను ఏ విధంగా చంపేశారో అందరికీ తెలిసిందేనన్నారు. కామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్కృతిక వేదిక కన్వీనర్ గోళ్ల నారాయణరావు మట్లాడుతూ.. ఇటీవల కాలంలో మహిళలపై అత్యాచారాలు, పసిపిల్లలపై లైంగిక దాడులు వంటి ఘోర సంఘటనలు పెరుగుతోన్న నేపథ్యంలో డ్రగ్స్ సమస్యను అత్యవసరంగా అరికట్టాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు గుల్మా, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినరు కుమార్, ఐ రాజేష్ (పిడిఎస్‌యు), శ్రీనివాస్ (ఎన్ఎస్‌యుఐ), లంక గోవిందరాజు (ఎఐవైఎఫ్), పద్మ (పిఒడబ్ల్యు), అంద్ర మల్యాద్రి (కెవిపిఎస్), డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము, జర్నలిస్ట్ నాయకులు ఎస్ వెంకట్రావు, పలువురు ప్రజా సంఘాల నేతలు, మేధావులు, ప్రముఖులు రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు శ్రీదేవి తీర్మానం ప్రవేశపెట్టగా, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్న కుమార్ వందన సమర్పణ చేశారు.

## ఆయిల్ నిక్షేపాల కోసమే ఇరాన్‌పై యుద్ధం




విశాఖలో నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు. ఇరాన్‌లో ఉన్న ఆయిల్ నిక్షేపాల కోసమే అమెరికా, ఇజ్రాయిల్ ఏకపక్షంగా దాడులకు తెగబడ్డాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి సత్యనారాయణమూర్తి ఆరోపించారు. ఇరాన్‌పై చేస్తున్న దాడులను అమెరికా, ఇజ్రాయెల్ ఆపాలని డిమాండు చేస్తూ సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మంగళవారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకదేశంపై మరో దేశం దాడి చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనన్నారు. ట్రంప్, నెతన్యాహుల విధానాలే ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఈ దాడిలో వందలాది మంది చిన్నారులు, విద్యార్థులు, అమాయక పౌరుల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. అయిల్ కోసమే ఇటీవల వెనెజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను అమెరికా కిడ్నాప్ చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఇరాన్‌పై దాడికి తెగబడిందన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో త్రిశూల వ్యూహానికి చావుదెబ్బ

**మార్చి 04 (పల్లె వెలుగు దినపత్రిక):**

ఢిల్లీ లిక్కర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా 23 మంది నిందితులపై ఆరోపణలు కొట్టివేస్తూ రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు దేశాన్ని కుదిపేసింది. మరీ ముఖ్యంగా త్రిశూల వ్యూహంతో ప్రతిపక్షాలపై ఇడి, సిబిఐ, ఐటి లను ఉసిగొల్పుతున్న మోడీ సర్కారుకు షాక్ తగిలింది. తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై మరో విధంగా సెగ తగిలింది. ఎందుకంటే రెండు రాష్ట్రాలలో అప్పుడూ ఇప్పుడూ పాలక పార్టీలలో, కూటములలో వున్న రాజకీయ నేతల గతం, భవితవ్యం ఈ కేసుతో ఎంతగానో ముడిపడి నడిచాయి. అప్పుడూ ఇప్పుడూ అవినీతి కేసులు ఎదుర్కొంటున్న నేతలపైనా ఈ తీర్పు ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న అంచనాలు కూడా వున్నాయి. సిబిఐ ఎలాగూ ఢిల్లీ కోర్టు తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేస్తానని ప్రకటించింది. 2009 నాటి 2జి కేసు ఇంకా ఒక కొలిక్కిరాని పరిస్థితిలో లిక్కర్ స్కామ్ ఇప్పటికిప్పుడు ఏదో తేలిపోతుందన్న అభిప్రాయం ఎవరికీ లేదు. అంటే ఏళ్ల తరబడి సాగే జాబితాలో మరో కేసు చేరుతుందన్నమాట. తీర్పు వచ్చాక అరవింద్ కేజ్రీవాల్ తన నిర్దోషిత్వం నిరూపితమైందని కన్నీటి పర్యంతమవడం చూశాం. ఈ తప్పుడు కేసు మోపి శాసనసభ ఎన్నికల్లో తమను దుష్ప్రచారాలతో ఓడించిన బిజెపి ఇప్పుడు మళ్లీ ఎన్నికలకు సిద్ధమా అని ఆయన సవాలు చేశారు. బిఆర్ఎస్ మాజీ నేత, కెసిఆర్ కుమార్తె కవిత కూడా న్యాయం జరిగిందని చెప్పడం ఒకటైతే మాతృ సంస్థతో కుటుంబంతో ఆమె రాజకీయ వివాదం రకరకాల రూపాల్లో వ్యక్తమవుతున్న స్థితి. 2023 చివర జరిగిన ఎన్నికల్లో తమపై వ్యతిరేక ప్రచారానికి బిజెపి ఈ కేసు కారణమైందని కేజ్రీవాల్ లాగే కెటిఆర్ కూడా అనడాన్ని కవిత తప్పు పట్టడం ఆశ్చర్యమే. ఎందుకంటే బిఆర్ఎస్ కీలక నేతల తప్పిదాలు చాలా వున్నప్పటికీ లిక్కర్ స్కామ్ ప్రభావమే లేదనడం బిజెపి వాదనకు దగ్గరగా వుంటుంది. ఇక ఎ.పి పాలక కూటమి నేతలు ఇంతవరకూ దీనిపై నోరు విప్పిన దాఖలాలు లేవు. వివిధ మీడియాలు కూడా వాటి వాటి తీరును బట్టి స్పందించడం ఊహించిందే. రాష్ట్రాధినేతలతో చెలగాటం. దేశ చరిత్రలో తొలిసారిగా ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేయడంతో నరేంద్రమోడీ ప్రభుత్వ నిరంకుశత్వం పరాకాష్టకు చేరింది. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, శిబు సొరేన్, మధు కోడా తదితరులు రకరకాల సందర్భాల్లో వివిధ కేసులలో జైలుకు వెళ్లిన మాట నిజమేగానీ వారు పదవులకు రాజీనామా చేసి లేదా కోల్పోయి వెళ్లారు. ఇక్కడ అధికార హోదాలోనే వెళ్లడం ఇదే తొలిసారి. లిక్కర్ స్కాం అనే దర్యాప్తులో వరుసగా అనేకమందిని అరెస్టు చేయడం ఒక ఎత్తయితే ఎన్నికల ప్రకటన జరిగాక రాజ్యాంగ పదవిలో వున్న అది కూడా దేశ రాజధాని ప్రాంతాన్ని పాలిస్తున్న కీలక నేతను వెంటబడి నిర్బంధించడం రాజ్యాంగ విలువలకే ప్రమాదమైంది. దానికి ముందు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను కూడా అలాగే అరెస్టు చేశారు. ఇదే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ శిసోడియా అప్పటికే జైలులోనే వున్నారు. సిబిఐ, ఇడి లను ఫెడరల్ ఏజన్సీలు (కేంద్ర సంస్థలు) అని సంబోధిస్తుంటారు. వీటికి ఆదాయపు పన్ను శాఖ ఐటిని జోడించి ప్రత్యర్థులపై ప్రయోగించడమే త్రిశూల వ్యూహంగా పేరొందింది. హిందూత్వ త్రిశూల రాజకీయాలకు తోడైంది. లిక్కర్ వ్యవహారంలో ఏం జరిగిందనేదానికీ కేజ్రీవాల్ అరెస్టుకూ ఏ సంబంధం లేదు. ఆప్ అధినేతగా ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ దీనికి బాధ్యత వహించవలసి వుంటుందని సుప్రీం కోర్టులో ఇడి అధికారులు వాదించారు. ఆప్ పార్టీని ఒక కంపెనీగా అభివర్ణించారు. మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ 4లో కంపెనీది బాధ్యత అన్నారు గనక ఆప్ నాయకుడుగా కేజ్రీవాల్ శిక్షార్హుడనేది వారి ఏకైక వాదన. అప్రూవర్లుగా మార్చుకున్న వారు ఇచ్చిన సాక్ష్యాలంటూ కొన్ని చూపించారు. అప్పట్లో వైసిపి ఎంపీగా వుండి తర్వాత టిడిపిలో చేరిన లిక్కర్ వ్యాపారాధినేత మాగుంట శ్రీనివాసరెడ్డి తాను కేజ్రీవాల్‌ను కలుసుకుని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాను కలుసుకోవడం కోసం లేఖ రాయించుకున్నానని చెప్పినదాన్నే సాక్ష్యంగా చూపారు. వాస్తవానికి ఒక ఎంపీగా ఆయన పదే పదే కలవాలని అడిగిన మీదట ఒక ట్రస్టు ఏర్పాటుపై లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవడానికి లేఖ ఇచ్చి పంపానని దానికి దీనికీ ఏ సంబంధం లేదని కేజ్రీవాల్ చెబుతూనే వచ్చారు. విధాన నిర్ణయాల్లో తప్పొప్పులు, వాటి వల్ల లబ్ధిదారులు ఎవరనేది ఒకటైతే ఆ సాకుతో ఏ నిర్దిష్ట ఆధారాలు లేకుండా చెప్పుడు కథనాలతో క్విడ్ ప్రోకో పేరిట ఎలా రాజ్యాంగ పదవిలో వున్నవారిని అరెస్టు చేస్తారని జడ్జి జితేంద్ర సింగ్ గడ్డిపెట్టారు. పైగా ఈ చెప్పేవారు కూడా నిందితులో జరిగినదాంట్లో భాగస్వాములో అయినప్పుడు అసలు ఆ మాటలకు విలువెంతని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చేసుకునే రాజకీయ ఆరోపణలను న్యాయపరమైన ఆధారాలుగా చూపిస్తే కోర్టులు ఎలా సంతృప్తి చెందుతాయని వ్యాఖ్యానించారు. కవితకు సంబంధించి కూడా అరబిందో కంపెనీ శరశ్చంద్రారెడ్డితో లావాదేవీలు, ఇచ్చి పుచ్చుకోవడాలు బ్యాంకు ఖాతాలలో అధికారికంగా జరిగినప్పుడు దర్యాప్తు చేసి తేల్చిందేమిటని కూడా అడిగారు. అన్నిటినీ మించి సౌత్‌గ్రూప్ (దక్షిణాది బృందం) ఇచ్చిన పత్రం మేరకే లిక్కర్ విధానం తయారైందని ఎలా ఎక్కడ నిరూపించలేదని కూడా ఆక్షేపించారు. ఇలాంటి అనేక కారణాల వల్ల కేసు నిలిచేది కాదని దర్యాప్తు సంస్థలు రాజకీయ సాధనాలు కాకూడదని జడ్జి అన్న మాట చాలా కాలంగా ప్రతిపక్షాలు, న్యాయకోవిదులు హెచ్చరిస్తున్నదే. ఇందుకుగాను దర్యాప్తు అధికారులపై శాఖాపరమైన చర్య తీసుకోవాలని కూడా జడ్జి ఆదేశించారు. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు గుప్పించేసింది ముందే! ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం ప్రస్తుత జాతీయ పరిస్థితుల్లో తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి. త్వరలో ఆ రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నది. ఈ సమయంలో ఏకంగా ఇండియా కూటమికే ఆయన నాయకత్వం వహించాలని కొందరు ప్రతిపా దించారు. దీన్ని సున్నితంగా తోసిపుచ్చుతూ స్టాలిన్ తన తండ్రి కరుణానిధి అన్న



మాట గుర్తు చేశారు. 'ఎన్ ఉరియుం ఎనక్కు తెరియుం' అన్నారట. 'నా సత్తా ఏంటో నాకు తెలుసు' అని దాని అర్థం. 1997 యునైటెడ్ ఫ్రంట్ హయాంలో ప్రధాని పదవికి తన పేరు వద్దంటూ కరుణ అన్న మాట అది. అదలా వుంచితే వచ్చే ఎన్నికల్లో తాము ఎన్‌డిఎ తోనే తలపడతామని స్టాలిన్ స్పష్టంగా చెబు తున్నారు. తద్వారా అన్నా డిఎంకె కూడా అటే వుంటుందని ఆయన అంచనా కావచ్చు. ఎన్‌డిఎ కోసం ప్రధాని మోడీ ఇకపైన ఎన్ని సార్లు వస్తే అంత మంచిదని ఆయనను చూసినప్పుడల్లా కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయం ప్రజలకు గుర్తు వస్తుందని చమత్కరించారు స్టాలిన్. అన్నట్టు ఈ లోగా జయలలిత నెచ్చెలి శశికళ స్వంత పార్టీ పెడతానని ప్రకటించారు. జయకు మరో పాదదాసుడైన మూడు సార్ల మాజీ సిఎం పన్నీరు సెల్వం ఎంచక్కా డిఎంకెలో చేరిపోయారు. ఇవన్నీ స్టాలిన్‌కు ఊపునిచ్చే పరిణామాలే కదా!శుభాశు భాలతో నిమిత్తం లేకుండా ప్రతి చోటా కులమతాలను రెచ్చగొట్టడం ఇప్పుడు దేశంలో తారక మంత్రంగా మారింది. దేశంలోనే అత్యధికంగా మైనార్టీలు వున్నా మత సామరస్యంతో వర్ధిల్లుతున్న కేరళంలో చిచ్చు పెట్టేందుకు 'కేరళ స్టోరీ' తీసినవారు ఇప్పుడు రెండో భాగం సిద్ధం చేశారు. మత మార్పిడి సమస్యను చిలవలు పలువలు చేసి విద్వేషం నింపేందుకు ఉద్దేశించిన ఈ చిత్రంపై పేరులోనే తమ రాష్ట్రాన్ని పేర్కొనడం పట్ల అభ్యంతరం చెబుతూ హైకోర్టులో కేసు దాఖలైంది. న్యాయమూర్తులు అభ్యంతరం చెబుతూ నిలిపేశారు కూడా. పోర్క్, బీఫ్, చికెన్, మటన్‌ల నుంచి విశుద్ధమైన శాకాహారం దాకా అన్ని కలిపి ఆరగించి ఆనందిస్తున్న ప్రజల మధ్య ఈ మతం గొడవలెందుకుని ప్రకాశ్ రాజ్ ఒక ట్వీట్ చేశారు. వెంటనే దిగిపోయారు 'కేరళ స్టోరీ' దర్శకుడు కామాఖ్య సింగ్. ప్రకాశ్‌రాజ్ గొప్ప నటుడు, మేధావి అనుకునే వాడిననీ, అయితే ఆయన చాలా మామూలు మనిషిని ఇప్పుడు తేలిపోయిందనీ తిట్టిపోశారు. అంతటితో ఆగితే అదో తీరు. 'ఇంతకూ ప్రకాశ్‌రాజ్ ఏం తింటారో మరి? ఈ మాటలు చూస్తే ఆయన ఏమి తినేది తెలియడం లేదా!' అంటూ నోరు పారేసుకున్నారు. మాటలను బట్టి తిండిని చెప్పే దర్శకుడికి సలాం చెప్పాల్సిందే మరి. చివరగా 'విరోష్' అదేనండీడవిజరు దేవరకొండ, రష్మిక పెళ్లి వేడుకపైనా ఇదే తంతు. అమిత్ షా లాగే సినిమా గ్లామర్ ప్రచారాన్ని ఎప్పుడూ వదులుకోని మోడీ ఠంచనుగా గ్రీటింగ్స్ పంపేశారు. అయితే ఎప్పుడో ఎక్కడో రష్మిక తమ కొడగు (కర్ణాటక) స్థానిక వంటకమైన పంది కూర తనకు చాలా ఇష్టమని చెప్పిందట. ఈ పెళ్లిలో ఆ వంట వుందని సో.మీ (సోషల్ మీడియా) కథనాలు ప్రస్తుత స్టాలిన్ ఒక ప్రత్యేక స్థానమాక్రమిస్తున్నారు. దక్షిణాదిన ద్రవిడ రాజకీయాలతో బిజెపిని సూటిగా ఎదుర్కొంటున్న వామపక్షేతర ముఖ్యమంత్రిగా ఆయననే చెప్పాలి.

# రెండేండ్లు ప్రొబేషనరీ, ఐదేండ్లు కాంట్రాక్ట్ విద్యా కమిషన్ వితండవాదం

**మార్చి 04 (పల్లె వెలుగు దినపత్రిక):**

పద్ధతిలోనే టీచర్లను తీ సుకోవాలని విద్యా కమిషన్ చేసిన సూచన నియామక ప్రక్రియకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్నది. నేల విడిచి సాము చేసేలా, ఊహాలోకంలో విహరింపజేసేలా దార్శనికత లేని తెలంగాణ విద్యావిధానం.. తెలంగాణ రైజింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను విద్యా కమిషన్ విస్మరించింది. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను రెసిడెన్షియల్ మాడల్‌కు మార్చేప్రతిపాదనలు చేయలేదు. 'కాంట్రాక్ట్ పద్ధతిలోనే నియామకాలు' అనే విధానం ద్వారా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. విద్యాకమిషన్ సిఫారసుల వల్ల రాజకీయ జోక్యం ఉండే అవకాశం ఉన్నది. రెండేండ్లు ప్రొబేషనరీ, ఐదేండ్లు కాంట్రాక్ట్ పద్ధతిలోనే టీచర్లను తీ సుకోవాలని విద్యా కమిషన్ చేసిన సూచన నియామక ప్రక్రియకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్నది. టీచర్‌గా కొనసాగాలంటే వారి పనితీరును మదింపు చేసి, ఐదేండ్లు కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకోవాలని పేర్కొన్నది. 'పనితీరును మెరుగుపరుచుకునేందుకు రెండేండ్ల వ్యవధి ఇవ్వాలి. ఆ తర్వాత ఉద్యోగం నుంచి తీసేయాలి' అంటూ కమిషన్ సూచనలు చేసింది. ఇది పూర్తిగా లోపభూయిష్టం అవుతుంది. కొందరి సొంత ఆలోచనలు బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. కొత్తగా టీచర్లను మండలం యూనిట్‌గా నియమించాలని కమిషన్ సూచించింది. 'ఇకనుంచి టీచర్ల బదిలీలు చేపట్టొద్దు. అనారోగ్య కారణాలతోనూ బదిలీలకు అవకాశం కల్పించొద్దు. కొత్తగా నియమితులైనవారు అదే గ్రామం, లేదంటే.. మండలం లోపల 15 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే పనిచేయాలి. అలా ఒప్పంద పత్రం సమర్పించాలి' అని సూచిం చడం అసంబద్ధం. కొత్త నియామకాలు చేపట్టే సమయంలో టీచర్ల హోదాలు మార్చాలని కమిషన్ సిఫారసు చేసింది. టీచర్లు, హెచ్‌ఎంల ఆటోమేటిక్ ప్రమోషన్లు నిలిపివేయాలనే ఆలోచన అందులో కనిపిస్తున్నది. 'రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయి. జీతభత్యాలను



హేతుబద్ధీకరించాలి. ఉపాధ్యాయుల వేతనాలను తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించాలి' అని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాకమిషన్ సూచనలు చేసింది. ఈ సందేశంలోని సారం ఉపాధ్యాయుల పట్ల ద్వేషం బయటపడుతున్నది. విద్యాకమిషన్ తాజా సూచనలు వివాదాస్పదం అయ్యాయి. కమిషన్ తీరుపై టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు మండిపడుతున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com